నేటి దినపత్రిక

# సూర్య

17 వ వసంతంలోకి

వైయస్సార్ కడప జిల్లా / అన్నమయ్య జిల్లా

గురువారం 15 ఫిబ్రవరి 2024 : పేజీలు 14

# రాచమల్లు వద్దు జగన్ ముద్దు



- వేలాది మంది కార్యకర్తలతో బైక్ ర్యాలీ
-13వ వార్డులో పూల వర్షంతో స్వాగతం పలికిన వార్డు ప్రజలు
-మేమంతా నీవెంటే అంటూ కార్యకర్తల నినాదాలు
-రాచమల్లు ప్రజల్లో చులకన అయ్యాడు
-కడప జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కొనిరెడ్డి శివచంద్రారెడ్డి

**ప్రొద్దుటూరు,అర్బన్ మేజర్ న్యూస్ :** రాచమల్లు వద్దు జగనన్న ముద్దు స్థానిక వైఎస్ఆర్సిపి కడప జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు , కొత్తపల్లి సర్పంచ్ కొనిరెడ్డి శివ చంద్రారెడ్డి అన్నారు. కొర్రపాడు రోడ్డు లో ఉన్న కొని రెడ్డి ఫౌండేషన్ దగ్గర నుండి మైదుకూరు రోడ్డు లోని వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వరకు.. అక్కడి నుండి శ్రీరాముల పేటలోని కాన్పుల ఆసుపత్రి వరకు వేలాది మంది కార్యకర్తలు, నాయకుల యువకులతో

మిగతా 2లో

# మహిళ అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి అడుగులు

-వైయస్సార్ ఆసరా సంబరాలు

-నాలుగో విడత మెగా చెక్కును అందించిన ఎంపీ అవినాష్ రెడ్డి




**సింహాద్రిపురం మేజర్ న్యూస్:** రాష్ట్రంలో మహిళల అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రణాళిక రూపొందించి వాటిని తూచా తప్పకుండా అమలు చేస్తున్నారని జిల్లా ఎంపీ అవినాష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం సింహాద్రిపురం మండలం బలపనూరు గ్రామంలో వైయస్సార్ ఆసరా నాలుగో విడత కు సంబంధించి అక్క చెల్లెమ్మలకు మెగా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ మహా పాదయాత్రలో ప్రతిపక్ష నేతగా ముఖ్యమంత్రి జగనన్న ఇచ్చినటువంటి హామీల మేరకు మహిళలకే అధిక ప్రాధాన్యతను కల్పిస్తూ సంక్షేమ పథకాలు రూపొందించి అమలు పరుస్తున్నారని వాటిలో భాగంగా అమ్మబడి ,వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూత ,విద్యా దీవెన, విద్య వసతి దీవెన, వంటి మరెన్నో పథకాలను రూపుదాల్చి ఎన్నిఅడ్డంకులు ఎదురైనా ఇచ్చినమాట మేరకు నేడు అమలుపరిచి అక్కచెల్లెమ్మల ఆనందాలను

మిగతా 2లో

# ఈవీఎంల భద్రత ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్



**అన్నమయ్య బ్యూరో, మేజర్ న్యూస్:** సార్వత్రిక ఎన్నికలు 2024 కు సంబంధించి పోలింగ్ అనంతరం ఈవీఎంల భద్రత, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు నిమిత్తం అనువైన స్థలాన్ని ఎంపిక చేయటంలో గల అవకాశాలు, సాధ్యాసాధ్యాల అంశాలపై బుధవారం ఉదయం అధికారులతో కలిసి రాయచోటిలోని శ్రీసాయి ఇంజనీరింగ్ కళాశాల, జూనియర్ కళాశాలలను జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల మ్యాపులను, కళాశాల విస్తీర్ణం, కళాశాలలోని తరగతి గదులు, లేబరేటరీలు, మొదటి అంతస్తులో గల రూములను విస్తృతంగా కలియతిరిగి పరిశీలించారు. ఇందులో భాగంగా ఈవీఎంల భద్రత, స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాల్స్ ఏర్పాటుకు గల సాధ్యాసాధ్యాల అవకాశాలపై అధికారులతో చర్చించారు. కాలేజీకి సంబంధించిన పూర్తి సమాచారంతో ప్రతి గదిని గుర్తించగలిగేలా పేర్లతో సహా స్పష్టమైన మ్యాపును రూపొందించి సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం వివిధ అంశాలపై అధికారులతో కాలేజీ యాజమాన్యంతో చర్చించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సర్వే శాఖ జిల్లా అధికారి జయరాజ్, ఆర్అండ్బి ఈఈ సహదేవరెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, సాయి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్, అసిస్టెంట్ డైరెక్టర్, రెవిన్యూ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తన భూమిని వేరొకరికి కేటాయించారని..
న్యాయం చేయాలని కోరినా..
పట్టించుకోని రెవెన్యూ అధికారులు

## రాయచోటి తహసిల్దార్ కార్యాలయం వద్ద

# యువకుడి ఆత్మహత్యాయత్నం



- -పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకునే ప్రయత్నం,,
- -ఎంత తిరిగినా న్యాయం జరగడం లేదని మనస్తాపం,,
- -రాయచోటిలో అధికారులు తీరుపై విసిగిపోయిన యువకుడు
- -అధికారులను ప్రశ్నించిన బాధితుడు అర్షద్ అహ్మద్,,,
- -రిపోర్ట్ రాయకుండా ఆర్.ఐ, వీఆర్వో తిప్పుకుంటున్నారని బాధితుడు ఆరోపణ
- -అడ్డుకున్న స్థానికులు, పోలీసులు...

వివరాలు 2లో

# రాజంపేట టిడిపి అభ్యర్థిగా బత్యాల

-త్వరలో అధికారికంగా అధిష్టానం ప్రకటన?



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లాలోని రాజంపేట నియోజు వర్గంలో టిడిపి టికెట్ కోసం పలువురు ప్రయత్నిస్తుండగా చాలా చోట్ల మాజీ ఎమ్మెల్సీ సీనియర్ నాయకులు బత్యాల చెంగల్ రాయుడు పేరే వినిపిస్తోందని కొందరు నాయకులు కార్యకర్తలు అంటున్నారుఇటీవల పార్టీ అధిష్టానం చేసిన రహస్య సర్వేలలో నివేదికలు.బత్యాలవైపే ఉన్నట్టు విశ్వనీయవర్గాల ద్వారా కీలక సమాచారం. గతకొనేళ్లుగా టిడిపిని రాజంపేట నియోజకవర్గంలో కాపాడుకుంటూ వస్తూ మాజీ ముఖ్యమంత్రి వారా చంద్రబాబు నాయుడు వద్ద దగ్గరగా ఉంటూ పలు కార్యక్రమాలలో పాల్గొంటూ పార్టీని ముందుకు నడిపిస్తున్న వారిలో ముఖ్యంగా మాజీ ఎమ్మెల్సీ ఐత్యాల చెప్పవచ్చని పలువురు చెప్పుకుంటున్నారు. అంతేకాకుండా రానున్న 2024 ఎన్నికలలో రాజంపేట నియోజకవర్గం తరఫున టిడిపి టికెట్ పై తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువ నాయకుడు లోకేష్ బాబులతో కూడా చర్చించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా రాజంపేట నియోజకవర్గంలోని పలుమండలాల్లో ఇప్పటికే కొందరు ముఖ్యమైన నాయకులు కార్యకర్తలతో భేటీ అయి టికెట్ తమకే వస్తుందని తప్పకుండా. తమకు సహాయం చేయాలని పలువురితో చర్చించినట్లు ఒంటిమిట్ట సిద్ధవటం రాజంపేట వీరబల్లి నుండుపల్లె నందులూరు. మండలాల నుంచి అందిన విశ్వ సనీయ సమాచారం. అయితే టిడిపి టికెట్ కోసం మరికొందరు రాజంపేట నియోజకవర్గంలో ప్రయత్నాలు చేస్తున్న ప్పటికీ సీనియర్ నాయకులు బత్యాల పేరే అధిష్టానం వద్ద వినిపిస్తోందని కొందరు తెలుగుదేశం ప్రముఖ సీనియర్ నాయకులు చెబుతున్నారు. అంతేకాకుండా రాజంపేట నియోజకవర్గం లో ఎలాంటి శుభకార్యం జరిగిన ప్రతి కార్యక్రమంలో విరివిగా పాల్గొంటూ తమ నాయకులు, కార్యకర్తలను

మిగతా 2లో

## కాంగ్రెస్ దళిత పక్షపార్టీ..వైకాపా దళిత దుష్మన్

### - డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి



**వేంపల్లె మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ దళిత పక్షపార్టీ అని..అందుకు సంజీవయ్య ఉదంతమే ఒక నిదర్శనమని కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి అన్నారు. బుధవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన సంజీవయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ 64 ఏళ్ల క్రితమే దళితుడైన సంజీవయ్యను ముఖ్యమంత్రిని చేయడమే కాకుండా ఏఐసిసి అధ్యక్షునిగా కాంగ్రెస్ చేసినట్లు తెలిపారు. విద్యా, ఉద్యోగాల్లో, రాజకీయాల్లో దళితులకు రిజర్వేషన్లు, ఎస్సీ సబ్ ప్లాన్ చట్టబద్ధత కల్పించినట్లు చెప్పారు. దీంతో ఎస్సీ కార్పొరేషన్లకు నిధులు సమృద్ధిగా విడుదల చేసి స్వయం ఉపాధి పథకాలని భారీ ఎత్తున అమలు చేసిందన్నారు. ఎస్సీ హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు విరివిగా నెలకొల్పిందన్నారు. అయితే రాష్ట్రంలో పరిపాలిస్తున్న వైకాపా దళిత దుష్మన్ పార్టీగా తయారైందని తులసిరెడ్డి మండిపడ్డారు. ఎస్సీ సబ్ ప్లాన్ నిధులను మళ్లించి ఎస్సీ కార్పొరేషన్లకు నిధులు లేక స్వయం ఉపాధి పథకాలు అమలు చేయలేదని విమర్శించారు. ఇసుక అవినీతిని ప్రశ్నించినందుకు దళితుడైన వరప్రసాద్ ను పోలీసు స్టేషన్ లో వైకాపా నేతల ప్రేరణతో గుండు కొట్టించినట్లు ఆరోపించారు. అలాగే సుబ్రమణ్యంను చంపి డోర్ డెలివరీ చేశారన్నారు. ఎస్సీ రైతుల మీద ఎస్సీ చట్టాన్ని వైకాపా ప్రభుత్వం ప్రయోగించడం విడ్డూరమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు డాక్టర్ సుబ్రమణ్యం, రామకృష్ణ, అమర్, ఉత్తన్న, బద్రీ, రాఘవయ్య, వెంకటేష్, బాషా, ఆరుశేర్ల సుబ్బరాయుడు, బాలం సుబ్బరాయుడు, రవి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యసభ అభ్యర్థిగా నామినేషన్ వేసిన మేడా రఘునాథరెడ్డి



**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి సోదరుడు మేడా రఘునాథరెడ్డి వైసీపీ రాజ్యసభ అభ్యర్థిగా రెండు సెట్ల నామినేషన్ బుధవారం విజయవాడలో దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమంలో రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, నందలూరు ఎంపీపీ మేడా భాస్కర్ రెడ్డి, ఉమ్మడి కడప జిల్లా కబడ్డీ అసోషియేషన్ అధ్యక్షుడు పిసి యోగీశ్వర్ రెడ్డి, ఎపిఐఐసి రాష్ట్ర డైరెక్టర్ తంబెల వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## పుల్వామా దాడిలో అసువులు బాసిన వారి త్యాగం మరువలేనిది

**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** పుల్వామా దాడిలో అసువులు బాసిన వారి త్యాగం మరువలేనిదని వెంకటేశ్వర డిగ్రీ కళాశాల కళాశాల కరస్పాండెంట్ అరకట వేముల హరినారాయణ తెలిపారు. బుధవారం స్థానిక శ్రీ కృష్ణ గీతాశ్రమంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో బుధవారం బ్లాక్ డే సందర్భంగా అమరవీరులకు ఆయన ఆధ్వర్యంలో నివాళులర్పించారు. నేటితో పుల్వామా దాడికి ఐదేళ్లని, ఉగ్ర ఘాతుకానికి 40 మంది సైనికులు బలైన రోజు ఈ సందర్భంగా కళాశాల ఎన్సిసి మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో కళాశాల నుంచి గాంధీ రోడ్డు మీదుగా ర్యాలీగా వెళ్లి పుల్వామా దాడిలో జరిగిన అమరవీరుల త్యాగాన్ని గుర్తుకు తెచ్చుకుంటూ నినాదాలు చేశారు. జై జవాన్ జై కిసాన్ అంటూ నినాదాలతో ర్యాలీగా అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ గౌరీ శంకర్ ఎన్సిసి ఇన్స్ట్రక్టర్ మౌనయ్య మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.




## రాచమల్లు వద్దు జగన్ ముద్దు

**(మొదటి పేజీ తరువాయి)** పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పులివెందుల తర్వాత ప్రొద్దుటూరులో వైయస్సార్ కుటుంబంపై ప్రజల్లో తరగతి అభిమానం ఉందని, దాన్ని స్థానిక శాసనసభ్యులు రాచమల్లు శివప్రసాద్ రెడ్డి దెబ్బతీస్తున్నారు అన్నారు .ఆయనకు టికెట్ ఇవ్వవద్దని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని కోరానని అన్నారు. రాచమల్లు ఈసారి ఎన్నికల్లో 30 వేలలో ఓడిపోతారని అన్నారు. తనకు వైఎస్ఆర్సిపి తరఫున టికెట్ కేటాయించాలని కోరుతున్నానని, ప్రొద్దుటూరు నియోజకవర్గం 35 వేల అత్యధిక భారీ మెజార్టీతో గెలిచి జగనన్నకు కానుకగా ఇస్తానన్నారు. నియోజకవర్గ ప్రజల అభిమతం మేరకు తనకు టికెట్ కేటాయించాలని కోరారు. రాజశేఖర్ రెడ్డి కుటుంబం అంటే తమకు తరగతి అభిమానం అన్నారు. రాజశేఖర్ రెడ్డి వెంట నడిచానని,ఆయన అకాల మరణం తరువాత జగనన్న వెంట నడుస్తున్నానని అన్నారు.ఎప్పటికీ జగనన్న తమ నాయకుడు అన్నారు. రాచమల్లు అవినీతి కారణంగా పట్టణంలో ప్రజల్లో చులకన అయిపోయారని అన్నారు. తన బైక్ ర్యాలీకి వేలాదిమంది తరలిరావడం రాచమల్లు పై ఉన్న వ్యతిరేకతకు నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో 13 వ వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ బాషా, ఐదవ వార్డ్ కౌన్సిలర్ మురలీధర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, మహిళలు యువకులు, మైనార్టీ యువత వార్డు ప్రజలు, పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహిళ అభ్యున్నతే లక్ష్యంగా ముఖ్యమంత్రి అడుగులు

**(మొదటి పేజీ తరువాయి)** ప్రత్యక్షంగా చూస్తున్నారని ఇటువంటి సంక్షేమ ప్రదాతకు రానున్న కాలంలో అండగా నిలిచి మరోసారి ముఖ్యమంత్రి అవకాశాన్ని కల్పించి మన అభ్యున్నతికి మనమే బాటలు వేసుకోవాలని తెలియజేశారు. అనంతరం బలపనూరు గ్రామానికి చెందిన పొదుపు మహిళా సంఘాలు సీఎం రిలీఫ్ ఫండ్ కు 5 లక్షల రూపాయలను విరాళంగా ఎంపీ అవినాష్ రెడ్డికి అందజేయగా వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాడ ఓ ఎస్ డి అనిల్ కుమార్ రెడ్డి, సింహాద్రిపురం మండలం శ్రీకాంత్ రెడ్డి, బ్రహ్మానంద రెడ్డి ,మార్కెట్ చైర్మన్ రెడ్డి మరియు డ్వాక్రా మహిళలు సింహాద్రిపురం మండల వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు



### రాయచోటి తహసిల్దార్ కార్యాలయం వద్ద

# యువకుడి ఆత్మహత్యాయత్నం



**ఉమ్మడి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** కొంత మంది రెవెన్యూ అధికారుల అలసత్వానికి అలసిపోయి తన తండ్రి పేరు మీద ఉన్న భూమి విషయంలో తమకు న్యాయం చేయాలని రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ, చివరకు అధికారులు నేడు రేపు అంటూ తిప్పుకుంటూ కాలం వెళ్లదీస్తూ ఉండడంతో రాయచోటి తహసిల్దార్ కార్యాలయం ఎదుట అర్షద్ అహ్మద్ అనే యువకుడు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించడం రాయచోటిలో సంచలనంగా మారింది. ఈ సందర్భంగా బాధితుడిని ప్రశ్నించగా తన తండ్రి పేరు మీద ఉన్న 75 సెంట్ల స్థలం ను ఎటువంటి డాక్యుమెంట్లు లేకపోయినా అబుబకర్, ఖాదర్ బాషా అనే వ్యక్తుల పేర్ల మీద రెవిన్యూ అధికారులు ఎక్కించారని, రాయచోటి మండల పరిధిలోని గునిగుంట్ల రోడ్డు సర్వే నెంబర్ 800 లో గతం 30 సంవత్సరాల నుంచి తన తండ్రి అయిన సులేమాన్ పేరు మీద 75 సెంట్ల స్థలం ఉందని,రెవిన్యూ రికార్డు ప్రకారం గత 30 సంవత్సరాల నుంచి 1బి, అడంగల్, అర్ఎస్ అర్,10 వన్లు తన తండ్రి సులేమాన్ పేరు మీద ఉన్నాయని, గతంలో విచారణ చేసి 75 సెంట్ల స్థలం సులేమాన్ దేనని విచారణ చేసి ఎండాస్మెంట్ ఎమ్మార్వో సుబ్రమణ్య రెడ్డి ఇచ్చారని, జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ కు స్పందనలో అర్జీ ఇచ్చి వచ్చి10 రోజుల అవుతున్న న్యాయం జరగడం లేదని అవేదన వ్యక్తం చేశారు. కలెక్టర్ ఇచ్చిన స్పందన అర్జీని గునిగుంట్ల అర్ఐ, వీఆర్వోకు ఇచ్చినా నేడు, రేపు అని 10 రోజుల నుంచి ఎమ్మార్వో కార్యాలయం చుట్టూ తిప్పుతు, ఎలక్షన్ కోడ్ వచ్చే లోపు రాసి ఇస్తాం అని చెబుతున్నారని, ఎన్ని సార్లు స్పందన అర్జీలు పెట్టిన అర్ఐ, వీఆర్వో, డిప్యూటీ ఎమ్మార్వో న్యాయం చేయడం లేదని, కార్యాలయంలో చుట్టూ తిరిగి తిరిగి తన తండ్రిని కోల్పోయానని, అసలు తమ ప్రమేయం లేకుండా తమ తండ్రి పేరుతో ఉన్న భూమిని వేరొకరికి ఎలా బదలాయిస్తారని బాధితుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు ఎంతగా చెబుతున్న తహసిల్దార్ కార్యాలయాల్లో మాత్రం ఉన్నతాధికారుల ఆదేశాలకు లెక్కలేదని, వారికి వీలున్నప్పుడు ఇస్తామంటూ సగటు ఫిర్యాదుదారులను వేధించుకు తింటున్నారని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకుని తనకు న్యాయం చేయాలని బాధితుడు అర్షద్ అహ్మద్ వేడుకున్నారు. లేకపోతే తనకు ఆత్మహత్య శరణమని కన్నీరు మున్నిరయ్యారు.

## రాజంపేట టిడిపి అభ్యర్థిగా బత్యాల

**(మొదటి పేజీ తరుహాయి)** వెంటబెట్టుకొని పార్టీని ముందుకు నడిపించుకుంటూ వెళ్తున్న వారిలో బత్యాల పేరు భారీగా వినిపిస్తోంది. కావున ఇందులో ఏలాంటి సంకోచం లేదని 2024 ఎన్నికలలో టిడిపి తరవున తప్పకుండా బత్యాల చంగల్ రాయుడే టిడిపి అభ్యర్థి నిర్ధారించుకోవచ్చని రాజంపేట నియోజకవర్గ టిడిపి అభిమానులు నాయకులు కార్యకర్తలు బల్ల గుద్ది మరీ చెబుతున్నారు. మండలంలోనూ బత్యాలకు టిడిపి పార్టీలో,మంచి నాయకుడు గా బలంగా ఉండడంతో అధిష్టానం వద్ద కూడా బత్యాల పేరు మారుమోగుతున్నట్లు పలువురు చెబుతున్నారు. టిడిపి పార్టీ తరపున ఎమ్మెల్సీగా ఉన్నప్పుడు రాజంపేట నియోజకవర్గం లోని అన్ని మండలాలలో కార్యకర్తలకు నాయకులకు తమ వంతు సహాయ సహకారాలు అందించడం తో నేడు పార్టీలో మంచి గుర్తింపు లభించింది దీంతో రాష్ట్రస్థాయి టిడిపి పార్టీలోని నాయకుల వద్ద కూడా బత్యాల కు పేరు ప్రఖ్యాతలు ఉండడంతో రాజంపేట టిడిపి టికెట్ చూపు బత్యాల కి వస్తుంది అన్ని రాజంపేట నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజల నుండి వస్తున్న మాట ఏది ఏమైనా తెలియాలి అంటే కొద్ది రోజులలో తేలిపోతుంది.

## రైతు గర్జనతో కదం తొక్కిన అన్నదాతలు



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో వైఎస్సార్సీపీ అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలపై విజయవాడలో మంగళవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రైతు గర్జనను నిర్వహించారు.ఈ రైతు గర్జనకు మదనపల్లె పట్టణానికి చెందిన కిసాన్ మోర్చా రాయలసీమ జోన్ -2 ఇంచార్జ్ ఓసూరి కిరణ్ కుమార్ హాజరయ్యారు.బిజెపి జాతీయ కార్యదర్శి వై.సత్య కుమార్,ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి,మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్,ఇతర పార్టీ ప్రముఖులు హాజరై రైతు సమస్యలపై గొప్పగా ప్రసంగించారు.ఈ సందర్భంగా ఓసూరి కిరణ్ కుమార్ మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అన్నదాతల పరిస్థితి మరింత దయనీయంగా మారిందన్నారు.రైతులను ఆదుకోవడంలో వైకాపా సర్కార్ పూర్తిగా విఫలమైందని విమర్శించారు.అన్నదాతల సంక్షేమం కోసం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక పథకాలను తీసుకొచ్చిందన్నారు.ముఖ్యంగా కిసాన్ సమ్మాన్ యోజన కింద రైతులకి ప్రతి ఏడాది రూ.6 వేలు పెట్టుబడి సాయం అందిస్తున్నామన్నారు.రైతు గర్జన విజయవంతం కావడంతో వైకాపా నాయకుల్లో గుబులు మొదలైందన్నారు.రైతు గర్జనను అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక ప్రయత్నాలు చేసిందని,అయినప్పటికీ బిజెపి నాయకులు,అన్నదాతలు పెద్దఎత్తున తరలివచ్చి కదం తొక్కారన్నారు.

## భక్తిశ్రద్ధలతో సరస్వతీదేవి పూజ

**వేంపల్లె మేజర్ న్యూస్:**స్థానిక ఆర్యవైశ్య అఫీసియల్స్ అండ్ [illegible] అసోసియేషన్(అవోపా), అవోపా మహిళా విభాగం ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో సరస్వతిదేవి పూజ నిర్వహించినట్లు అధ్యక్షులు బైరిశెట్టి సునీల్, పచ్చిపులుసు ప్రవీణ తెలిపారు. బుధవారం వసంత పంచమి నైపధ్యంలో స్వామి వివేకానంద హైస్కూల్లో ఘనంగా కార్యక్రమాలు చేపట్టారు. అలాగే విద్యార్థులతో సరస్వతి స్తోత్రం, హాయగ్రీవ స్తోత్రం, మున్నుగు జ్ఞానానికి సంబంధించిన స్తోత్రాలు పలికించి అర్చకులచే వేద ఆశీర్వాదం చేయించారు. అనంతరం అవోపా మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు, పాఠశాల కరస్పాండెంట్ రామాంజనేయులురెడ్డి పర్యవేక్షణలో విద్యార్థులకు సరస్వతిదేవి డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. వారు మాట్లాడుతూ సరస్వతీ నమస్తుభ్యం వరదే కామరూపిణి విద్యారంభం కరిష్యామి సిద్ధిర్భవతుమేసదా "అని చదువుల తల్లెనా సరస్వతీ దేవిని ప్రార్థించడం ఆచారమన్నారు. అలాగే కాంపిటేషన్ లో రానించిన విద్యార్థులకు పుల్లగూర నాగేశ్వరరావు సహకారంతో అవోపా ఆర్గనైజర్ సతిమణి కల్పనాదేవి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో అవోపా ఉపాధ్యక్షులు బైరిశెట్టి నాగలక్ష్మి, గోనుగుంట్ల సంధ్యరాణి, సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## టిట్కో ఇళ్లకు పట్టాల పంపిణీ.. ఆనందోత్సవాలలో లబ్ధిదారులు

**యర్రగుంట్ల మేజర్ న్యూస్:** పట్టణ శివారులలో నిర్మించిన టిట్కో ఇళ్లకు సంబంధించి పట్టాలను బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ మూల సుధీర్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ మూల హర్షవర్ధన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య చేతుల మీదుగా పంపిణీ నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2018లో చంద్రబాబు నాయుడు అందరికీ కూడా పట్టాలు పంపిణీ చేయాలంటే 25 వేల రూపాయలు కట్టాలని అందుకు ప్రజలు పదివేల నుండి 15 వేల వరకు చాలావరకు కట్టారని, అందులో కొంతమంది డబ్బులు పూర్తిగా కట్టిన వారు చాలామంది ఉన్నారని కట్టిన డబ్బులకు ఇల్లు పూర్తి కాకపోగా ఆలస్యం చేశారని మన యర్రగుంట్ల పరిధిలోని చిట్కో ఇళ్లకు రూపురేఖలు కూడా లేకుండా పోయాయని జగనన్న ప్రభుత్వం వచ్చేసరికి పూర్తిగా గుంతలమయంతో ఉండేదని పూర్తిగా నిధులు వెచ్చించి కాంట్రాక్టర్లకు అప్పజెప్పి అందరికీ పట్టాలు ఇచ్చే సమయం వచ్చిందన్నారు. అంతేకాకుండా పూర్తి అయిన ఇల్ల ను కమలాపురం సబ్ రిజిస్టర్ వారి కార్యాలయం నందు మీ పేరు పై రిజిస్ట్రేషన్ చేసి పూర్తిగా అప్పజెప్పడానికి మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య బాధ్యత చేస్తారన్నారు. మోసపూరిత తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేస్తే తెల్లచొకాలు బడాబాబులు మాత్రమే బాగుపడతారని, అదే జగనన్నకు ఓటు వేస్తే ప్రతి ఒక పేద కుటుంబానికి బటన్ నొక్కి అభివృద్ధి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్చైర్మన్ మూలే హర్షవర్ధన్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య, వర్రా చంద్రకళ, కౌన్సిలర్లు మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది లబ్ధిదారులు వైఎస్ఆర్ సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## జనసేన రాయలసీమ ఎన్నికల కన్వీనర్‌గా శివప్రసాద్

**ఉమ్మడి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:**జనసేన పార్టీ రాయలసీమ ఎన్నికల కన్వీనర్ గా రాజంపేట నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకులు చెంగారి శివప్రసాద్ నియమితులయ్యా రు. జనసేన పార్టీ అధ్యక్షులు జనసేన అని పవన్ కళ్యాణ్ కలిసిన సందర్భంగా ఆయన ఏర్పాటు చేసినట్లు చెంగారి తెలియజేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ జనసేన పార్టీ రాయలసీమ ఎన్నికల కన్వీనర్ గా తనను నియమించడం చాలా ఆనందంగా ఉందని, పార్టీ పట్ల చిత్త శుద్ధితో పనిచేస్తే జనసేన అని మనసులో ఎప్పటికీ స్థానం ఉంటుంది అని తెలియజేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో భక్తులలో భాగంగా జనసేన తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని, రాయలసీమ లో జనసేన టిడిపి పొత్తు విజయవంతం అయ్యేలా తన వంతు బాధ్యతను కష్టపడి నిర్వహిస్తానని ఆయన తెలియజేశారు. ఈ అవకాశాన్ని కల్పించిన జనసేన అధినేతకు ప్రత్యేక కృతజ్ఞతలు ఆయన తెలియజేశారు.



## రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా ఏపిసిసి అధ్యక్షురాలు షర్మిలమ్మ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తామని మదనపల్లె నియోజకవర్గ నాయకులు ఎస్.రెడ్డి సాహెబ్ పేర్కొన్నారు.బుధవారం మదనపల్లె రూరల్ మండలం కాశీరావుపేట ఆంజనేయస్వామి ఆలయంలో ఎస్.రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు.ముందుగా కోరిన కోర్కెలు తీర్చే సిటిఎం నలవీర గంగా భవానీ ఆలయంలో పూజలు నిర్వహించి,కరపత్రాలు విడుదల చేశారు.గంగమ్మ ఆశీస్సులు రెడ్డి సాహెబ్ కు ఎల్లప్పుడూ వుండాలని ఆలయ అర్చకులు దీవించారు.అనంతరం కాశీరావుపేటలో ఇంటింటా ప్రచారం చేపట్టారు.ఈ సందర్భంగా రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ మదనపల్లె నియోజకవర్గం సెంటిమెంట్ దేవుడుగా ఖ్యాతి గాంచిన కాశీరావుపేట ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేయడం ఆనవాయితీ అన్నారు.రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలమ్మ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించాలని పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీ సిద్దాంతాలను వివరించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మదనపల్లె మండల అధ్యక్షులు వై.సురేంద్ర రెడ్డి,ఓబిసి అధ్యక్షులు చల్లా నాని,నిమ్మనపల్లి మండల అధ్యక్షులు ముబారక్,జిల్లా జనరల్ సెక్రెటరీ వి.వెంకటరమణ,రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే.బాషా,మాజీ సర్పంచ్ అక్కులప్ప,రవీంద్ర మహమ్మద్ పీర్,పాలెటి,పట్టణ మహిళ అధ్యక్షురాలు ఈశ్వరమ్మ,మహమ్మద్ అలీ,సయ్యద్,ఖాసీం,షామీర్, నాగరాజు,సమీర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సేవలో పద్దెనిమిదేళ్లు వీఆర్డీఎస్

**వీరబల్లి మేజర్ న్యూస్:** వీఆర్డీఎస్ సంస్థ 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు అందచేశారు. ఈ సందర్భంగా వీఆర్డీఎస్ అధ్యక్షుడు సురేంద్రారెడ్డి మాట్లాడుతూ గత 18 ఏళ్లుగా జిల్లా వ్యాప్తంగా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. తమ సంస్థ అభివృద్ధికి సహకరిస్తున్న అధికారులకు, నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడు ఋణపడి ఉంటామన్నారు. గత 10 సంవత్సరాలుగా సంస్థ ద్వార ఎస్డీకేఆర్ డిగ్రీ కళాశాల నిర్మించి పేద విద్యార్థులకు ఉచితంగా విద్యను అందచేస్తున్నామన్నారు. నియో జక వర్గ వ్యాప్తంగా ఆసరా లేని వృద్ధుల సమస్యలు, నిరుద్యోగ యువతకు ఉపాధి తమ దృష్టికి తీసుకువస్తే ఆదు కోవడానికి కృషి చేస్తా మని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసు పత్రి సిబ్బంది కల్పన, రెడ్డెమ్మ, వెంకటకృష్ణ పాల్గొ న్నారు.

## తెలుగువారి గుండెల్లో చిరస్మరణీయుడు ఎన్టీ రామారావు

**లక్కిరెడ్డిపల్లి మేజర్ న్యూస్:** తెలుగువారి గుండెల్లో చిరస్మరణీయుడుగా నిలిచిన గొప్ప మహనీయుడు స్వర్గీయ ఎన్టీ రామారావు అని టిడిపి పోలిట్ బ్యూరో సభ్యుడు ఆర్ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.బుధవారం స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని బి.ఎర్రగుడి పంచాయతీలోని బిఏ నాగిరెడ్డి పల్లెలో తోపిరెడ్డి నవీన్ కుమార్ రెడ్డి ఏర్పరచిన విగ్రహావిష్కరణకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. వీరితో పాటు రాయచోటి నియోజకవర్గం టిడిపి నాయకులు మాజీ ఎమ్మెల్యే ద్వారకనాథ్ రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలుగువారి ఆత్మీయుడిగా నిలిచి 1983లో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి గా నిలిచాడని ఆయన అన్నారు. ఎన్నో ప్రభుత్వాలు ప్రజలను వేధిస్తున్న తరుణంలో ఆయన స్వతంత్ర పార్టీ పెట్టి పేద ప్రజలు అండగా నిలిచిన గొప్ప మహనీయుడు తారక రామారావు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అన్నంపల్లె రాంప్రసాద్ రెడ్డి శివారెడ్డి భాస్కర్ రెడ్డి టిడిపి మహిళా మణులు తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా రోడ్డు భద్రత వారోత్సవాలు

**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** రోడ్డు భద్రత వారోత్సవాలను బుధవారం ఘనంగా నిర్వహించారు ఈ వారోత్సవాలను పురసించుకొని రోడ్డు భద్రతా మాసోత్సవాలు ముగింపు సందర్భంగా కడప డిపిటిఓ ఆఫీస్ నందు ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా జమ్మలమడుగు డిపోకు చెందిన జీరో ఆక్సిడెంట్ డ్రైవర్స్ శంకర్410804, మనోహర్ 410057,పరమేష్ 410947 లను కడప డిటిసి మీరా కుమార్ కడప ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గిడుగు వెంకటేశ్వరరావు డిపిటిఓ గోపాల్‌రెడ్డి, జమ్మలమడుగు డిపో మేనేజర్ పీవీ ప్రవీణ్ సన్మానించారు అనంతరం ఆర్టిసి డిఎం ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆర్టీసీ డ్రైవర్ డ్యూటీ లో ఉన్నప్పుడు గమ్యం చేరేంతవరకు ఎటువంటి తప్పులు చేయకుండా వారి డ్యూటీ వారు సక్రమంగా నిర్వహించే విధంగా చూడాలని సూచించారు ఈ కార్యక్రమానికి జమ్మలమడుగు అసిస్టెంట్ మేనేజర్ పెద్దిరాజు గ్యారేజీ ఇంచార్జ్ కంబగిరి మరియు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.



## ఉర్దూ టీచర్ల భర్తీకి చోటు కల్పించకపోవడం అన్యాయం

**రాయచోటి, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 2019 ఎన్నికల ప్రచార సమయంలో రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 36,000 మందికి ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి, గెలిచిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగస్తులకు తీరని అన్యాయం చేశారని డిసిసి మైనారిటీ డిపార్ట్మెంట్ చైర్మన్ ఆడిటర్ మన్సూర్ అలీ ఖాన్ అన్నారు. బుధవారం తమ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు మీపిస్తున్న వేళ కంటి తుడుపు చర్యగా 6000 మందితో కొత్త డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందని చెప్పారు. ఒకపక్క జగన్మోహన్ రెడ్డి మైనార్టీలకు అన్ని విధాలుగా ఆదుకుంటున్నామని చెప్పి పేపర్లప్రకటనల వరకే పరిమితం కావడం చాలా దుర్మార్గంమన్నారు. కాబట్టి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ నోటిఫికేషన్ రద్దుచేసి కొత్తగా ఉర్దూ విద్యార్థులకు కూడా అవకాశం కల్పిస్తూ కొత్త డీఎస్సీను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.



## పంటల బీమా కొరకు ఈ కేవైసీ తప్పనిసరి

**కలికిరి మేజర్ న్యూస్ :** పంటల బీమా కేంద్ర ప్రభుత్వ పథకాలు రైతులకందాలంటే ఈ కేవైసీ తప్పనిసరి అని వ్యవసాయ అధికారి చంద్రనాయక్ తెలిపారు. బుధవారం కలికిరి మండలం గుట్ట పాలెం గ్రామం నందు ఆర్బికే ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఈ పంట నమోదు మరియు రైతు ఈ కేవైసీ తక్కువగా ఉన్నందువలన రైతుల తో సమావేశం నిర్వహించి గ్రామ స్థాయిలో గల లోపాల గురించి గ్రామ రైతులతో మాట్లాడుతూ మండలం నందు మొత్తం 100 మంది రైతులు ఇంకా ఈకేవైసీ చేయించుకోవలసి ఉన్నదని, అదేవిధంగా పిఎం కిసాన్ కేవైసీ 57 మంది రైతులు ఇంకా చేయించుకోవలసి ఉన్నదని కావున ప్రతి రైతు 15 -2- 24వ తేదీ వరకు గడువు లోపల ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ పూర్తి చేయించుకోవాల్సిందిగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వాల్మీకిపురం ఏడిఏ కే వాణిశ్రీ, ఏవో మమతారెడ్డి, ఆర్ బి కే సిబ్బంది పి రాజేష్ మరియు రైతుల పాల్గొన్నారు.



## కల్తీ మత్తులోకి వైసిపి నాయకులు

### -భవిష్యత్ గ్యారేంటిలో ఆర్జె వెంకటేష్ మండిపాటు



**నిమ్మనపల్లె మేజర్ న్యూస్:** ప్రభుత్వం రాష్ట్రంలో కల్తీ మద్యాన్ని అమ్ముతూ ప్రజల ప్రాణాలను తీస్తుంటే ఆ మత్తు వైసిపి నాయకులకు ఎక్కుతోందని తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్జే వెంకటేష్ ఆరోపించారు. బుధవారం నిమ్మనపల్లి మండలం బండ్లపై పంచాయతీలో బాబు షూరిటి – భవిష్యత్ గ్యారెంటీ ప్రోగ్రాం నిర్వహించారు. టిడిపి అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంగళవారం విశాఖపట్నంలో వైసీపీ నేత వైవి సుబ్బారెడ్డి చేసిన ఉమ్మడి రాజధాని హైదరాబాద్ అనే వ్యాఖ్యలను ఆయన తప్పుపట్టారు. రాష్ట్రం విడిపోయి పది సంవత్సరాలు అయినప్పటికీ, రాష్ట్రానికి రాజధాని నిర్మించుకోలేని అసమర్ధ ప్రభుత్వం వైసీపీదేనని మండిపడ్డారు. ఏపీ ప్రత్యేక రాజధాని కావాలంటూ గతంలో తెలుగుదేశం ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ప్రకటించి నిర్మాణ పనులను మొదలెట్టగా దానికి వైసీపీ పార్టీ కూడా అమరావతి రాజధాని అంటూ అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి లబ్ధి చేకూర్చుకోవాలనే ఉద్దేశంతో,మూడు రాజధానుల ప్రకటన చేసి వైజాగ్ లోని తమ భూములను అధిక ధరలు అమ్ముకోవడమే కాక ప్రజలను మభ్య పెట్టారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పద్మావతమ్మ, లక్ష్మన్న, వెంకటరమణ, నరసింహులు,నరేంద్ర, దొరస్వామి, శ్రీకాంత్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులలో దేశభక్తి పెంపొందించాలి



**చిట్వేలి మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం మండల కేంద్రంలో అన్ని రకాల సదుపాయాలతో అత్యుత్తమ విద్యా బోధనకు ప్రసిద్ధిగాంచిన శ్రీపద్మావతి పాఠశాలలో విద్యార్థులకు సృజనాత్మకతను వెలికితీయడానికి వారిలో సంస్కృతి సాంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తూ దేశం పట్ల ఎంతటి దేశభక్తి ఉండాలో వారి మనసులో నింపేందుకు పద్మావతి పాఠశాల ఉపాధ్యాయులు యాజమాన్యం మన దాయాది దేశమైన పాకిస్తాన్ సైనికుల చేతిలో సరిగ్గా ఐదు సంవత్సరాల ముందు సైనికులు సైనికులు చనిపోవడం జరిగింది.నేడు విద్యార్థులందరినీ సమావేశపరిచి దేశం గురించి దేశం పట్ల విద్యార్థులు ఎంతటి నిబద్ధతతో బాధ్యతతో దేశభక్తి ఉండాలో కళాశాల కరస్పాండెంట్ మాదినేని నరేష్ కుమార్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థినీ విద్యార్థులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## జగనన్న పక్క గృహాలు వేగవంతం చేయండి : డిఈ శ్రీహరి



**పెద్దమండ్యం, మేజర్ న్యూస్:** పెద్దమండ్యం మండల అభివృద్ధి కార్యాలయంలో బుధవారం మండలంలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ సెక్రెటరీ , వీఆర్వోలు ,ఆరోగ్య సిబ్బందితో హౌసింగ్ డిఇ శ్రీహరి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల కోసం ప్రభుత్వం మంజూరు చేసిన పక్కా గృహాలు వేగవంతం చేయాలని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఎంపీడీవో వెంకటరమణ మాట్లాడుతూ మండలంలో ఆరోగ్యశ్రీ కార్డులు 5 లక్షల నుండి 25 లక్షలకు పెంచడం జరిగింది అని అందువల్ల ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి శ్రీధర్ రావు, ఏ ఓ వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్ నాగేంద్ర, ప్రసాద్, ఇంజనీరింగ్ అసిస్టెంట్ శ్రీకాంత్ రెడ్డి , భవాని, బాలాజీ నాయక్ , గణేష్ , పవన్ కుమార్ , బావాజీ, పంచాయతీ కార్యదర్శులు జనార్ధన్ , శైలజ, సోమశేఖర్ , ఖాదర్బాషా, శేషాద్రి , బాలాజీ, ఓబులమ్మ, లక్ష్మీ ప్రసన్న , వీఆర్వోలు నవాజ్, శ్రీరాములు వెంకటేష్, నీలిమ, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అధికార పార్టీ నేతలకు కొమ్ముకాస్తున్న తహసీల్దార్



**జమ్మలమడుగు మేజర్ న్యూస్:** అధికార పార్టీ భూదందాలకు ఆక్రమణలకు కొమ్ముకాస్తున్న జమ్మలమడుగు తహీసీల్దార్ ని సస్పెండ్ చేయాలని బిజెపి ఎస్సీ మోర్చా స్టేట్ మీడియా కన్వీనర్ ఆంజనేయులు తెలిపారు. జమ్మలమడుగు మండలంలోని అంబవరము గూడెం చెరువు, కొండతోట తదితర గ్రామాల్లో ప్రభుత్వ పోరంబోకు భూములలో అధికార పార్టీ వైఎస్ఆర్సిపిన కొంతమంది బడా నాయకులు తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జమ్మలమడుగు తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేసిన అనంతరం ర్యాలీగా వెళ్లి ఆర్డిఓ గారికి వినతిపత్రం సమర్పించారు. బిజెపి ఎస్సీ మోర్చా స్టేట్ మీడియా కన్వీనర్ మేకల ఆంజనేయులు మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత యదేచ్ఛగా రాష్ట్రవ్యాప్తంగా భూదందాలకు తెగపడుతున్నారని అగ్రవర్ణాల వారికి ఒక న్యాయము ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వాళ్లకు ఒక న్యాయంగా రెవెన్యూ అధికారులు సవతి తల్లి ప్రేమ చూపిస్తున్నారని తక్షణమే భూ కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్న రెవెన్యూ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కుందవరం పుష్పరాజు,చెవిటి బాలస్వామి, నాగస్వరం యువరాజు, కారపాకుల రాజశేఖర్ ఎనిమిదో వార్డ్ మెంబర్ మంచాల సునీత తదితరులు పాల్గొన్నారు

# మిత్రమా... నేనున్నా

**-అభాగ్యులకు అభయమిస్తున్న పంతగాని,,,**

**-ప్రమాద బాధితులకు భరోసా,, -ఆత్మీయుల ఆహ్వానాలకు హాజరు,,**

**-టిడిపిలో అందరివాడిగా ముందుకు,,,**

**-రైల్వే కోడూరు నియోజకవర్గంలో జోరు పెంచిన పంతగాని,,,**



<u>మిత్రమా,, నేనున్నానంటూ ఎక్కడ ఏ సమస్య జరిగినా, ఏ సంఘటన పై సమాచారం వచ్చినా అక్కడ వాలిపోతూ సమస్య పరిష్కారం కోసం పోరాడుతూ, సంఘటనలు పునరావృతం కాకుండా సంసిద్ధం చేస్తూ, ఆత్మీయుల ఆహ్వానాలను కాదనకుండా హాజరవుతూ రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపిలోనూ, ప్రజలలోనూ రాష్ట్ర సాంస్కృతిక విభాగం టిడిపి అధ్యక్షులు, రైల్వే కోడూరు యువ నాయకులు పంతగాని నరసింహ ప్రసాద్ దూసుకుపోతున్నారు. ఇప్పటికే ఇతని పేరు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేకపోయినా, ఆయన చేసే కార్యక్రమాలు, ప్రశ్నించే బాణాలు ప్రతి ఒక్కరిని ఇట్టే ఆకర్షిస్తున్నాయి. అలాంటి వ్యక్తి రాబోయే ఎన్నికల్లో రైల్వే కోడూరు ఎస్సీ నియోజకవర్గం నుండి టిడిపి అభ్యర్థిగా బరిలోకి దిగే అవకాశాలు నిండుగా ఉండడంతో ఇప్పటి నుండే పక్కావ్యూహం తో ముందుకు వెళ్తున్నారు.</u>



**ఉమ్మడి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు నియోజకవర్గం లో ఎవరైనా సమస్యలో ఉన్న, సహాయం కావాలన్నా, కార్యకర్తలు ఇబ్బందుల్లో ఉన్నారన్న వెంటనే వారి పిలుపు అవసరం లేకుండానే రాష్ట్ర టిడిపి సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహా ప్రసాద్ టక్కున ప్రత్యక్షమవుతూ అభయహస్తం ఇచ్చేస్తున్నారు. మంగళవారం నాడు పుల్లంపేట మండలం మోడల్ స్కూల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి తిరుపతి సంకల్ప హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పుల్లంపేట మండలం ఉప్పరపల్లి కి చెందిన సాయికుమార్ బుధవారం నాడు తిరుపతిలోని హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించి, కుటుంబానికి ధైర్యం తెలపడమే కాకుండా కచ్చితంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే వైద్యులతో ప్రత్యేకంగా మాట్లాడి అత్యంత శ్రద్ధ తీసుకొని త్వరగా



కోలుకునేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఇక బుధవారం నాడు పుల్లంపేట మండల కేంద్రంలో టిడిపి నాయకులు దేవరకొండ నరసింహులు కుమారుని నూతన గృహప్రవేశానికి హాజరై టిడిపి నాయకులతో కలిసి తన ఆనందాన్ని పంచుకున్నారు. ఇలా ప్రతిరోజు ప్రజలతో మమేకమైతు నిత్యం ప్రజలలో తిరుగుతూ, కార్యకర్తలు నాయకులతో కలిసిపోతూ పంతగాని బాట ప్రజల వైపు అనేలా నిత్యం రకరకాల కార్యక్రమాలతో దూసుకుపోతున్నారు.

**సగిలేటి కథతో నటునిగా రాణింపు,,,**

2023 సంవత్సరంలో సగిలేటి కథ పేరుతో విడుదలైన చిత్రంలో పంతగాని నరసింహ ప్రసాద్ పోషించిన పాత్ర అనేకమందిని అలరించింది. రైల్వే కోడూరు నియోజవర్గంలో ఆయన ప్రజా సమస్యలను సినిమా టిక్ గా చూపిస్తూ సమస్యలను కూడా సరదాగా ప్రజలు నవ్వుకునేలా అధికార పార్టీని అండగట్టేలా చేస్తున్న కార్యక్రమాలు అందరినీ అమితంగా ఆకట్టుకుంటున్నాయి. సమస్యలను ఎండ కట్టడంలోనూ, కార్యకర్తలకు అండగా ఉండడంలోనూ, నియోజవర్గ సమస్యలపై అవగాహన లోనూ పంతగానిది ప్రత్యేక శైలి. రాజకీయంతోపాటు , నటనను తన మేనమామ డాక్టర్ శివప్రసాద్ నుండి అందిపుచ్చుకున్న అంతగాని ఆయనలాగే లక్ష్యం కోసం కష్టం ఎంత ఎదురైనా ఇష్టంగానే పనిచేస్తున్నారు.

**టిడిపి టికెట్ దాదాపు పంతగానికే?**

రైల్వే కోడూరు టిడిపి టికెట్ దాదాపు పంతగాని నరసింహ ప్రసాద్ కే వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. రాబోవు ఎన్నికలు టిడిపికి చావోరేవో లాంటివి కావడంతో ఎట్టి పరిస్థితుల్లోనూ గెలుపు గుర్రాలను వదులుకునే అవకాశమే లేకపోవడం, చంద్రబాబు కూడా గెలుపు గుర్రాలు,ప్రజల్లో ఆదరణ ఉన్న వారికే సీట్లు ఇస్తామని చెప్పడంతో పంతగాని రైల్వేకోడూరు టికెట్ కు ఎటువంటి డోకా లేదనే మాటలు జోరుగా వినిపిస్తున్నాయి. మరి నరసింహ ప్రసాద్ కష్టానికి ఫలితంగా రైల్వే కేవలం టిడిపి బరిలో నిలిస్తే మాత్రం ఈసారి రైల్వే కోడూరు ఎన్నికలు మాత్రం గతంలో ఎన్నడూ లేనివిధంగా రసవత్తరంగా మారునున్నాయి.

# బద్వేల్ బరిలో ధీటైన అభ్యర్థికోసం ప్రధాన రాజకీయ పార్టీల వేట

**-అధికార ప్రతిపక్ష పార్టీలలో స్పష్టత లేని అభ్యర్థుల నియామకం**

**కలసపాడు మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో రాజకీయ వేడి ప్రారంభమై రాజకీయ మల్లగుల్లాలు పడుతున్న సందర్భంలో అధికార వైసిపి ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీలు తమ అభ్యర్థులను నిలిపేందుకు ప్రయత్నంలో ఉన్నట్లు తెలిసింది అయితే రాష్ట్రవ్యాప్తంగా అధికార ప్రతిపక్ష పార్టీలు అభ్యర్థుల నియామకంలో స్పీడు అందుకున్నప్పటికీ ముఖ్యమంత్రి సొంత జిల్లా వైఎస్ఆర్ కడప జిల్లాలో నేటి వరకు అభ్యర్థులను ప్రకటించకపోవడంతో ద్వితీయ శ్రేణి నాయకుల్లో మల్లగుల్లాలు పడుతున్న విషయం అందరికీ తెలిసిందే. బద్వేల్ నియోజకవర్గంలో మారుతున్నరాజకీయ పరిణామాల నేపథ్యంలో వాతావరణంలో ఇటు వైసిపి వైపు కొందరు వెళితే అటు టిడిపి నుండి మరికొందరు వైసిపి కోసం ఎదురు చూస్తున్నారనే విషయంలో మల్లా గులాలు పడుతున్న పరిస్థితులు బద్వేల్ నియోజకవర్గం లో కనిపిస్తున్నాయిఅని రాజకీయ విశ్లేషకులు మేధావులు చర్చించుకోవడం జరుగుతుంది అధికార వైసిపి పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత శాసన సభ్యురాలు డాక్టర్ సుధా మేడం ఈసారి కూడా పోటీలో ఉంటుందని ఆమెనే అభ్యర్థిగా రావొచ్చని కొందరు చర్చించు కుంటున్నారన్న విషయం అందరికీ తెలిసిందే . కడప ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ గా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ హనుమంతు వెంకటసుబ్బయ్య పేరు తెరపైకి రావడంతో బద్వేల్ నియోజకవర్గంలో రాజకీయ వేడి ప్రారంభమై బద్వేల్ అభ్యర్థి ఎవరో అనే మీమాంసలో ఉన్నారన్న అభిప్రాయం ఉందని చర్చించు కుంటున్నారు. ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం పార్టీ గతంలో పోటీ చేసి ఓడిన డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్ మరోసారి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అధిష్టానం వద్దకు తెలియజేసారని. ఈ సారి అభ్యర్థి గా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అధిష్టానానికి తెలియ జేయలని నాకు టికెట్ ఇప్పించాలని పలువురు నాయకులను కలసి కోరారని,తెలిసింది. అభ్యర్థిగా పోటీ చేసేందుకు తమకు అనుకూలంగా మలుచుకునేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసినట్లు తెలిసింది. మరోవైపు పోరుమామిళ్ళ బొజ్జా రోషన్న, గత మూడు నెలలు నుండి ప్రచారానికి శ్రీకారం చుట్టి పల్లె పల్లెకు తిరుగుతున్న విషయం తెలిసిందే నియోజకవర్గంలోని అన్ని.మండలాల్లో గ్రామాల్లో ప్రజలతో ద్వితీయ శ్రేణి నాయకులు కార్యకర్తలు పార్టీలో పలుకుబడి కలిగిన ద్వితీయ శ్రేణి నాయకులందరినీ కలసి తమకు మద్దతు ఇవ్వాలంటూ కోరుతున్నారనే చర్చలున్నాయి. అదేవిధంగా కాశినాయన మండలంలోని పిట్టిగుంట గ్రామానికి చెందిన మహిళా అభ్యర్థి నేతికొప్పుల శ్రీలత ప్రస్తుత ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు.ఈమె యస్సీ వర్గానికి చెందిన దళిత యువతి తన భర్త ఓసి కులానికి చెందిన బిజివేముల శివారెడ్డి కూడా ఉద్యోగరీత్యా తిరుపతిలో ఉంటున్నారు వారు కూడా అభ్యర్థిగా పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారని అంటున్నారు.. ఈ పరిస్థితులలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విషయంలో అధిష్టానం దృష్టి ఎవరికి టిక్కెట్ దక్కేనో అన్న మీ మాంసలో నియోజకవర్గ ప్రజలూ రాజకీయ నాయకులూ మల్లగుల్లాలు పడుతున్నారు .జాతీయ కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా తెలంగాణ రాష్ట్రములో సంచలనం సృష్టించిన విషయం అందరికీ తెలిసిందే.మరి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము విషయంలో స్పష్టత రావాలంటే అధిష్టానం ఎవరికి టిక్కెట్ఇస్తే వారేపోటీలో నిలబడే అవకాశం ఉందని తెలుస్తోంది. గతంలో బద్వేలు ఎమ్మెల్యేగా గెలుపొంది వైఎస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్యేగా కొనసాగిన కమలమ్మ ఈసారి ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధంగా ఉందని తెలిసింది అయితే గతంలో టిడిపిలో పోటీచేసి తక్కువ ఓట్లతో హొటల్ పాలైన విజయ జ్యోతి ఈసారి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయనున్నట్లు తెలిసింది వీరిలో అధిష్టానం ఎవరికి టికెట్ ఇస్తుందో అన్న మీ మామ సేవ ఎవరి ప్రయత్నం వారు చేస్తున్నట్లు తెలిసింది. సుతం జరుగుతున్న పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిత్వం ఎవరిని వరిస్తుందో అన్న మీమాంసలో ఉన్నారు. బద్వేల్ రాజకీయ చిత్రపటంలో ఈసారి ఎన్నికల్లో ఎవరి పేరు నిలుస్తుందో ఓటర్ మహాశయుల హృదయాల్లో దాగిన ఉప్పెన ఎవరి వైపు మలుపుతుందో వేచి చూడాల్సిందే.

# ఐఐటి,జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో మెరిసిన బీరం విద్యార్థులు



**చెన్నూరు మేజర్ న్యూస్ :** జేఈఈ మెయిన్స్-2024 ఫలితాల్లో బీరం జూనియర్ కళాశాల విద్యార్థులు అరుదైన రికార్డులను సొంతం చేసుకున్నారు. ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో విజయఢంకా మోగించి 99 శాతానికి పైగా నలుగురు విద్యార్థులు,98 శాతానికి పైగా ఆరుగురు విద్యార్థులు,95 శాతానికి పైగా 11 విద్యార్థులు, 90 శాతానికి పైగా 17 మంది విద్యార్థులు సాధించారు.బీరం విద్యా కుసుమాలైన వి సాత్విక 99.62,పి.లక్ష్మీ గణేష్ 99.51,జి. నాగ దత్తేశ్వర కుమార్ 99.32,పి. కేదార్నాథ్ 99.13, సి.విష్ణువర్ధన్ 98.40,పి. లక్ష్మీ భావన 98.00,పి. ప్రియ దీపిక 97.01,ఎన్. అఖిల్ కుమార్ 97.01,సి.హరి ధనుష్ 95.61,కె.సుమంత్ రెడ్డి 95.34,బి.సాయి తేజ రెడ్డి 95.12 తో ఆల్ ఇండియా స్థాయిలో బీరం శ్రీధర్ రెడ్డి కళాశాల కీర్తి పతాకాన్ని ఎగురవేశారు.ఈ విజయోత్సాహంలో కరస్పాం డెంట్ సుబ్బారెడ్డి,చైర్ పర్సన్ సరస్వతమ్మ లు మాట్లాడుతూ కళాశాల స్థాపించిన అతి తక్కువ కాలంలోనే మొదటి బ్యాచ్ తోనే ర్యాంకులు సాధించడమే కాకుండా,రెండవ బ్యాచ్ లో కూడా ర్యాంకులు సాధించి,భవిష్యత్తులో కూడా ఇలా ర్యాంకుల పరంపర కొనసాగుతుందని తమ ఆశాభావాన్ని వ్యక్తం చేసి విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు.బీరం కళాశాల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ మాట్లాడుతూ ర్యాంకులు సాధించిన విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ లో ప్రతిష్టాత్మకమైన ఎన్ఐటి, ఐఐటీలో సీట్లు సాధిస్తారని బీరం కళాశాల ఐఐటి,నీట్ ర్యాంకులకు బ్రాండ్ గా మారిందని తమ హర్షాన్ని వ్యక్తం చేశారు.బీరం కళాశాల అత్యున్నతమైన విద్యా ప్రమాణాలు అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఇప్పుడు మన కడప నగరంలో కూడా బ్రాంచ్ ను స్థాపించామని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్వేతా,కళాశాల ప్రిన్సిపాల్ హేమచందర్ మాట్లాడుతూ తమ విద్యార్థులు ఇటువంటి అత్యున్నత విజయాలు సాధించడానికి మా విద్యాసంస్థల్లో అవలంబిస్తున్నటువంటి ఒక నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం హై స్కూల్ స్థాయి నుండే ఐఐటి, నీట్ వంటి పోటీ పరీక్షలకు ముందస్తు స్థాయిలో విద్యార్థులను సన్నద్ధం చేస్తున్నామని దాని కారణంగానే ఇంత గొప్ప ఉన్నత ర్యాంకులు సాధించగలుగుతున్నామని వారు తెలిపారు.

# నూతన టిడిపి కార్యాలయం ప్రారంభం

ప్రత్యేక పూజలు చేసిన పుత్తా దంపతులు..



**కడప మేజర్ న్యూస్ :** కమలాపురం నియోజకవర్గం లోని టిడిపి నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కడప నగరంలోని పిఎన్ఆర్ ఎస్టేట్లో నూతన టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ పుత్తా నరసింహారెడ్డి, బుధవారం నూతన టిడిపి కార్యాలయంలో పుత్తా దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, హెూమాలు పూజా కార్యక్రమాలు చేసారు, నూతన టిడిపి కార్యాలయానికి జిల్లాలోని నియోజకవర్గాల టిడిపి ఇన్చార్జిలు అందరూ పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు పుత్తా కృష్ణ చైతన్య రెడ్డి, పుత్తా లక్ష్మిరెడ్డి, పుత్తా సాయి నరసింహారెడ్డిలు, నియోజకవర్గంలోని ఆరు మండలాల టిడిపి అధ్యక్షులు, ఐటిడిపి, తెలుగు యువత, ఎస్సీ సెల్, బీసీ సెల్, మైనార్టీ లు, కమలాపురం నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, జిల్లాలోని పుత్తా అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# జెఈఈ మెయిన్స్‌లో ఆకాష్ బైజూస్ విజయ దుందుభి

కడపలో10 మంది విద్యార్థులకు 91 పర్సంటైల్ – ఆకాష్ బైజూస్ సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్ కుమార్..



**కడప మేజర్ న్యూస్ :** జెఈఈ మెయిన్స్ 2024 మొదటి సెషన్ లో 300 మార్కులతో 100 పర్సంటైల్ ను ఆకాష్ బైజూస్ విద్యార్థి రిషి శేఖర్ శుక్లా సాధించి అగ్రస్థానంలో నిలిచారని ఆకాష్ బైజూస్సీనియర్ అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్ విజయ్ కుమార్ తెలిపారు. బుధవారం నగరంలోని ఎర్రముక్కపల్లి లో ఉన్న ఆకాష్ బైజూస్ విద్యాసంస్థలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడప నుంచి 10 మంది విద్యార్థులు 91 కి పైగా పర్సంటైల్ ను సాధించారని చెప్పారు. తెలుగు రాష్ట్రాలకు చెందిన రిషి శేఖర్ శుక్లా అనే సిద్ధగురు విద్యార్థి అద్భుతమైన విజయాన్ని సాధించినందుకు ఆకాష్ బైజూస్ గర్విస్తోందన్నారు. ఈ విద్యార్థి తెలుగు రాష్ట్రంలో అత్యధిక స్కోరర్ గా నిలవడమే కాకుండా దేశంలోని పోటీ పరీక్షలలో తన నిబద్ధతను చాటారని చెప్పారు. అనంతరం ఆకాష్ బైజూస్ రీజినల్ సేల్స్ అండ్ గ్రోత్ హెడ్ ఎం భరత్ కుమార్ మాట్లాడుతూ కడపలోని ఆకాష్కు చెందిన విద్యార్థులు కూడా 99.97 అంతకంటే ఎక్కువ పర్సంటైల్ లను సాధించారన్నారు. వారిలో ఏం నాగ సంజయ్ 99.93 పర్సంటైల్, సాయి గణేష్ జస్వంత్ 98.97 పర్సంటైల్, ఎన్. నవంత్ రెడ్డి 97.52 పర్సంటైల్,పి.గౌతమ్ 97.52 పర్సంటైల్ సాధించారని చెప్పారు. అంకితభావంతో చదివి ఆకాష్ బైజుస్కు ర్యాంకుల పంట పండించిన ప్రతి ఒక్కరిని మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ విజయానికి కారకులైన అధ్యాపకులను ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో ఆకాష్ బైజూస్ బ్రాంచ్ హెడ్ మీరావలి, బ్రాంచ్ ఇంజనీరింగ్ అకాడమిక్ హెడ్ మహమ్మద్ అఫ్సర్ భాష, సాయిరాం విద్యాసంస్థల చైర్మన్ రాజగోపాల్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భారీ కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున విద్యార్థులు సంబరాలు చేసుకున్నారు. పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు..



# గోపి వర్మ ఫిలిమ్స్ నూతన చిత్ర పూజ కార్యక్రమాలు

సెకండ్ హీరోగా పులివెందుల మహేష్



**పులివెందుల మేజర్ న్యూస్ :** గోపి వర్మ ఫిలిమ్స్ బ్యానర్లు ప్రొడక్షన్ నెంబర్ వన్ రాయలసీమ ప్రేమ కథ చిత్రానికి సంబంధించి బుధవారం హైదరాబాదులో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా గోపి వర్మ ఫిలిమ్స్ పేరుతో రాయల్ త్రిశూల్ నిర్మాతగా గోపి వర్మ దర్శకత్వంలో యాంకర్ రవి మొదటి హీరోగా మరియు పులివెందుల మహేష్ సెకండ్ హీరోగా మరియు ఇతర ప్రధాన పాత్రలో సుమన్ మరియు ఇతర నటీనటులుపాల్గొనగాసాంప్రదాయపద్ధంగానూతన చిత్ర పూజ ప్రారంభోత్సవ కార్యక్రమాలను నిర్వహించారు. పులివెందుల మహేష్ మాట్లా డుతూ మా ఊరి సినిమా విజయవంతం తర్వాత రాయలసీమ యాసలో నూతనంగా రూపుదిద్దుకుంటున్నటువంటి రాయలసీమ ప్రేమ కథ చిత్రంలో అవకాశం కల్పించినందుకు చిత్ర నిర్మాతకు దర్శకునికి, ఆదరిస్తున్నటువంటి ప్రేక్షకులకు కృతజ్ఞతలుతెలియజేస్తూ ప్రేక్షకుల అంచనాల మేరకు నటించి అందరి ఆదర అభిమానాలనుసంపాదించుకుంటానని మహేష్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.





# అభిరుచి ఫ్యామిలీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎంపీ



రెస్టారెంట్ ను ప్రారంభిస్తున్న ఎంపీ అవినాష్ రెడ్డి

**పులివెందుల మేజర్న్యూస్ :** పులివెందుల పట్టణమునందు కడప రోడ్డు విజయ హెూమ్స్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన అభిరుచి ఫ్యామిలీ రెస్టారెంట్ను బుధవారం ఎంపీ అవినాష్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వాడ ఓ ఎస్ డి అనిల్ కుమార్ రెడ్డి, మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, వైసిపి నాయకులు వైయస్ మదన్ మోహన్ రెడ్డి, పారిశ్రామికవేత్త వైయస్ ప్రతాప్ రెడ్డి, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ ఈశ్వర్ రెడ్డి, చైర్మన్ వరప్రసాద్, ఏపీ సివిల్ సప్లయర్స్ గంగాధర్ రెడ్డి లు హాజరయ్యారు. ఈ కార్యక్రమాల్లో ముందుగా హెూటల్ యాజమాన్యం సతీష్ ,ఎంపీ అవినాష్ రెడ్డి వేద పండితులచే పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హెూటల్ యాజమాన్యం సతీష్ తో మాట్లాడుతూ పులివెందుల పట్టణములు ఫ్యామిలీతో కలిసి భోజనం చేసేందుకు మంచి ఆహ్లాదకరమైనటువంటి వాతావరణంలో రెస్టారెంట్ ఏర్పాటు చేయడం చాలా మంచిదని, రెస్టారెంట్లో నాణ్యమైన పదార్థాలతో కూడినటువంటి ఆహార పదార్థాలను ప్రజలకు అందించి ప్రజల మన్ననలు పొంది, వ్యాపార సముదాయాలను అభివృద్ధి చేసుకోవాలని, మరి ముఖ్యంగా శుభ్రత పరిశుభ్రత పాటించాలని సూచనలు సలహాలు అందిస్తూ అభినందనలుతెలుపుతూ,సింగిల్విండో ఈశ్వరయ్యనివాసంలో అభిరుచి రెస్టారెంట్ యాజమాన్యం సతీష్ ఏర్పాటు చేసిన అల్పాహారం కార్యక్రమాల్లో ఎంపీఅవినాష్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోడి రమణ జేసిఎస్ ఇంచార్జ్ పార్నపల్లి కిషోర్పురుషోత్తండేనియల్,కో ఆప్షన్ చంద్రమౌళి, వేణు,దస్తగిరివలి,సర్వేశ్వర్,బలిజసంఘ అధ్యక్షుడు గూడూరుప్రసాద్, జగన్, బాబయ్య, ఇతర వైకాపా నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



అల్పాహారాన్ని స్వీకరిస్తున్న ఎంపీ అవినాష్ రెడ్డి

## నగర పంచాయతీకి 9 ఎలక్ట్రికల్ ఆటోలు



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** క్లీన్ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా ప్రతి ఇంటికి వెల్లి చెత్త సేకరణ కొరకు యర్రగుంట్ల నగర పంచాయతీకి 9 ఎలక్ట్రికల్ ఆటోలుమంజూరుఅయినట్లుమున్సిపల్చైర్మన్మూలేహర్షవర్ధన్ రెడ్డి మున్సిపల్ కమిషనర్ రామకృష్ణయ్య తెలిపారు. బుధవారం ఎలక్ట్రికల్ ఆటోలను మున్సిపల్ చైర్మన్ టెంకాయ కొట్టిన ప్రారంభించారు. మున్సిపల్ అధికారులు ఆర్వో గంగిరెడ్డి, సెంట్రల్ ఇన్స్పెక్టర్ మధు కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ వర చంద్రకళ, కౌన్సిలర్లు నాగిరెడ్డి భాస్కర్, ఎరికల్ రెడ్డి, పాల్గొన్నారు.

## లక్కిరెడ్డిపల్లి మండల తహసిల్దారుగా కుమార్ స్వామి బాధ్యతల స్వీకరణ



**లక్కిరెడ్డిపల్లి మేజర్న్యూస్ :** లక్కిరెడ్డిపల్లి తహసిల్దారుగా కుమారస్వామి బుధవారం బాధ్యతలు చేపట్టారు.సార్వత్రిక ఎన్నికలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా తహసిల్దార్ ల బదిలీలు విధితమే.ఈ మేరకు లక్కిరెడ్డిపల్లిలో పనిచేస్తున్న ఉదయ్ శంకర్ రాజు చిత్తూరు జిల్లా కు బదిలీ అయ్యారు.ఆయన స్థానంలో కర్నూలు జిల్లాకు చెందిన కుమార్ స్వామి లక్కిరెడ్డిపల్లి తహసిల్దారుగా బాధ్యతలుచేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి పోలింగ్ కేంద్రాలులో అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు.జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాలో మార్పులు చేర్పులు,మరణించిన ఓటర్ల తొలగింపు,సవరణలు నిరంతర ప్రక్రియ కొనసాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ రెడ్డన్న,ఆర్ఐ సమ్మత్ఖాన్,సర్వేయర్కరిముల్లా,విఆర్వోలుకార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## 21న మండల ప్రజాపరిషత్ సర్వ సభ్య సమావేశం

### ఎంపిడిఓ ఉమా మహేశ్వర్



**సిద్దవటం మేజర్న్యూస్ :** సిద్దవటం మండల ప్రజాపరిషత్ సర్వ సభ్య సమావేశం ఈ నెల 21న నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ ఉమా మహేశ్వర్ తెలిపారు. మండలకేంద్రమైన సిద్దవటంఎంపిడిఓకార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ మండల పరిషత్ సర్వ సభ్య సమావేశం ఎంపీపీ జ్యోతి వెంకటమ్మ అధ్యక్షతన జరుగుతుందన్నారు.ఈసమావేశానికిమండలంలోనిప్రజాప్రతినిధులు హాజరవ్వాలన్నారు.సంబందింత శాఖల అధికారులు ప్రగతి నివేదికతో రావాలని కోరారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్

**ప్రొద్దుటూరు, మేజర్న్యూస్:** జమ్మలమడుగు మండలంలోని కన్యతీర్థం క్షేత్రంలో శ్రీమహాత్రిపుర సుందరీ దేవి సమేత సుందరేశ్వర స్వామి దేవస్థానం నందు బుధవారం ప్రొద్దుటూరు మండలం చౌడూరు గ్రామ వాస్తవ్యులైన దివంగత కడియం నాగేశ్వరరావు కుమారుని వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఆర్. రమేష్ యాదవ్ నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ వేడుకలో ఎమ్మెల్సీతో పాటూ దుగ్గిరెడ్డి రఘునాధరెడ్డి, వంశీ పాల్గొన్నారు.



## డా.తవ్వా వెంకటయ్యకు పౌర సన్మానం



**మైదుకూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అధికార భాషా సంఘం రాష్ట్ర సభ్యులు డా. తవ్వా వెంకటయ్య, అధికార భాషా సంఘం సభ్యులుగా బాధ్యతలు చేపట్టి ఏడాది పూర్తి అయిన సందర్భంగాలలిత కళానికేతన్ వారి ఆధ్వర్యంలో ఖాజీపేట మండలం తుడుమలదిన్నె గ్రామంలో పౌర సన్మానం నిర్వహించారు.లలిత కళానికేతన్ అధ్యక్షులు వైఎస్ఆర్ జిల్లా రచ యితల సంఘం అధ్యక్షులు యోగి వేమన విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి ,తల్లిఓబులమ్మజ్ఞాపకార్థం నిర్వహించిన కార్యక్రమంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 13వ తేదీన సాహిత్య కళా రంగాలకు చెందిన ఒక ప్రముఖ వ్యక్తిని సత్కరించాలని నిర్ణయించినట్లు ఆచార్య మూల మల్లికార్జున రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా తొలి ఏడాది ఓబులమ్మగారి జ్ఞాపకార్థం అధికార భాషా సంఘం సభ్యులుడా.తవ్వా వెంకటయ్యను సత్కరించా మని, ఈ ఆన వాయితీ మునుముందు కూడా కొనసా గుతుందని ఆయన తెలియజేశారు. ఖాజీపేట మండలం తవ్వారుపల్లె వాసి డా.తవ్వా వెంకటయ్య చిన్న వయసులోనే ఆంధ్రప్రదేశ్ అధికార భాష సంఘం సభ్యులుగా నియమించ బడ్డారని నియమి ంచబడిన తొలి రోజు నుండి నిరంత రాయంగా తెలుగు భాష అభివృద్ధి కోసం తెలుగు భాష అమలు కోసం కృషి చేస్తున్నాడని ఈసందర్భంగా అతిథులు కొనియాడారు.మూల పెద్ద ముని రెడ్డి మూలఈశ్వర్ రెడ్డి , మూల చిన్న అయ్యవారు రెడ్డి, మూల శివారెడ్డి, స్వామి రెడ్డి, బాల సుబ్బారెడ్డి డా.నాగేశ్వరరావు తుడుమలదిన్నె గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దువ్వూరు మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దాం

### ఒక్కసారి అవకాశం ఇవ్వండి - పుట్టా సుధాకర్ యాదవ్



టిడిపి కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న సుధాకర్ యాదవ్

**దువ్వూరు, మేజర్ న్యూస్ :** దువ్వూరు మండలాన్ని ఆదర్శంగా తీసుకుని అభివృద్ధి చేస్తానని మైదుకూరు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తిరుమల తిరుపతి దేవస్థానంలో మాజీ చైర్మన్ పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. బుధవారం దువ్వూరు మండలంమండల కేంద్రంలో తెలుగు దేశం పార్టీ నూతన కార్యాలయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ చైర్మన్ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్,మండల టీడీపి కన్వీనర్ బోరెడ్డి వెంకట రమణారెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సుధాకర్ యాదవ్ కార్యకర్తల ఉద్దేశించి మాట్లాడుతూ వచ్చే సాధారణ ఎన్నికలలో ప్రతి గ్రామ గ్రామాన తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలన్నారు. టిడిపి పార్టీ ప్రకటించిన ఆరు పథకాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేయాలని సుధాకర్ యాదవ్ తెలిపారు. పార్టీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీ తో తనను శాసన సభ్యులుగా గెలిపించాలని ఆయన తెలిపారు.పార్టీ బలోపేతానికి కృషి చేసిన ప్రతి కార్యకర్తకు నేను అండగా ఉంటానని, వారికి ఎలాంటికష్టాలువచ్చినా ఏ క్షణమైన అందు బాటులోఉండివాళ్ళకష్టాన్ని తీరుస్తానని కార్యకర్తలకుభరోసానిఇవ్వడంజరిగినది.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు బోరెడ్డి వెంకటరమణారెడ్డి,టీడీపీ నాయకులు పాపినేనిరాంబాబు,కారపురెడ్డిసంజీవరెడ్డి, పొలిమేర రవీంద్ర రెడ్డి, గంగి రెడ్డి గారి భాస్కర్ రెడ్డి, తాహర్ హుస్సేన్ ,తెలుగు యువత అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ హుస్సేన్ షా, ఎన్. వెంకటేశ్వర్ రెడ్డి,మారుగాని సురేష్ యాదవ్, శెట్టి నాగరాజు యాదవ్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సుధాకర్ యాదవ్

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**పులివెందుల అర్బన్ మేజర్ న్యూస్ :** పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని నారాయణ పాఠశాల నందు బుధవారం వసంత పంచమి వేడుకలు ఘనంగా నిర్వహించారు, ఈ వేడుకల్లో సరస్వతి దేవిని అలంకరించి వేద పండితులు వేద మంత్రాలు చదివి పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఏ జి ఎం చెన్నకేశవ రాజు గ పాల్గొని ఈ వసంత పంచమి రోజున అక్షరాభ్యాసం చేయడం చాలా మంచిదని అలాగే విద్యార్థులకు ఏకాగ్రత పెరిగి ఆ సరస్వతీ దేవి ఆశీస్సులు ఉంటాయి అని తెలియజేసి అలాగే చిన్నారులతో అక్షరాభ్యాసం చేపించారు,ఈ కార్యక్ర మంలో పాఠశాల ప్రిన్సిపాల్సునీతారెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థులుతల్లిదండ్రులు పాల్గొన్నారు..



## ఇంటింటి ప్రచారంలో బొజ్జ రోషన్న



**పోరుమామిళ్ల మేజర్న్యూస్ :** పోరుమామిళ్ల మండలం రంగసముద్రం గ్రామపంచాయతీ మహబూబ్ నగర్ కాలనీలో బుధవారం బద్వేల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జ రోషన్న ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బొజ్జ రోషన్న తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని వారు కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కలువకూరి రమణ, పార్టీ సీనియర్ నాయకులు సీత వెంకటసుబ్బయ్య, సుబ్బారావు, మహబూబ్ బాషా, అన్వర్, కరిముల్లా తదితరులు పాల్గొన్నారు

## రాజధాని మూడు ముక్కల ఆట అయిపోయిందా

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి,పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి, వేలూరి శ్రీనివాస్ రెడ్డి



**పులివెందుల మేజర్న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర రాజధానిని అభివృద్ధి చేయలేక రాజధాని పేరిట వైకాపా నాయకులుఆడుతున్నమూడు ముక్కలాట అయిపో యిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రఅధికార ప్రతినిధి, పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి, వేలూరి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలోమాట్లాడుతూ వైకాపా నాయకులు వై వి సుబ్బారెడ్డి మళ్లీ హైదరాబాదును ఉమ్మడి రాజధానిగా ఉంచాలంటూ చేస్తున్న వ్యాఖ్యలు వారి చేతగానితనానికి నిదర్శనం అన్నారు.వైజాగ్లో పరిపా లన రాజధాని ఏర్పాటు అయ్యే వరకూ ఉమ్మడి రాజధానిగా హైదరా బాద్ను ఉంచే అంశంపై కేంద్రంతో చర్చిస్తామని సుబ్బారెడ్డి అనడం ఆంధ్ర రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం అన్నారు.ఆంధ్రప్రదేశ్ లో ఇంకా రాజధాని నిర్మాణం పూర్తి కాలేదని పైగా ప్రస్తుతం ఏపీలో రాజధాని నిర్మాణం చేపట్టే పరిస్థితి లేదని.. వాస్తవ పరిస్థితుల్ని రాజ్యసభలో ప్రస్తావిస్తామని చెప్పడం రాష్ట్ర ప్రభుత్వ,వైకాపానాయకుల నిర్లక్ష్యమనిపేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజలు గమనించాలనికాంగ్రెస్పార్టీని ఆదరించి గెలిపిస్తే తప్పకుండా రాజధానితో పాటు ప్రత్యేక హెూదాను కూడా సాధించుకోవచ్చని ఆయన అన్నారు. చంద్రబాబు నాయుడు, జగన్ రెడ్డి ఇద్దరు కూడా కేంద్రం వద్ద మోకరిల్లుతున్నారనిబిజెపికిఆంధ్రప్రదేశ్ను అభివృద్ధిచేసే ఉద్దేశం లేదని అందువల్లనే రాజధాని ఇంతవరకు అభివృద్ధి చెందాలేదన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కచ్చితంగా కేంద్రంలోనూ రాష్ట్రంలో ను అధికారాన్ని చేపడుతుందని అప్పుడు తప్పకుండా ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి చెందాలంటే భూపేష్ రెడ్డిని గెలిపించండి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోనిమైలవరం మండలం వద్దిరాల పంచా యతీలోని గొల్ల పల్లె గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించిన జమ్మలమడుగు తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి భూపేష్ సుబ్బరామిరెడ్డి భార్య జ్యోతమ్మ కార్యక్ర మం నిర్వహించారు,ఈ సందర్భంగా జ్యోతమ్మ మాట్లాడుతూ మహానాడులో సూపర్ సిక్స్ పేరుతో మినీ మేనిఫెస్టో విడుదల చేశారన్నారు. మహిళల కోసం మంచి పథకాలు పొందుపరిచారన్నారు. ఇందులో భాగంగా ఆడబిడ్డ నిధి కింద 18 ఏళ్లు పైబడిన మహిళలకు నెలకు 1500 చొప్పున సంవత్సరానికి 18 వేల రూపాయలు, తల్లికి వందనం పథకం కింద పిల్లలను స్కూలుకు పంపే ప్రతి తల్లికి ఒక్కొక్కరికి 15000 చొప్పున ఎంతమందిని బడికి పంపిస్తే అంతమందికి వర్తింపజేసేలా,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,ఏడాది 3 గ్యాస్ సిలిండర్లు, ఇంటింటికి సురక్షిత మంచినీరు ఇలాంటి పథకాలు ప్రజలకు అందుబాటులోకి ఇచ్చి వారిని పూర్ టు రిచ్ అయ్యేలా పథకాలను ప్రవేశపెట్టారన్నారు. రాబో యే సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని అలాగే జమ్మలమడుగు అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుపై ఓటు వేసి భూపేష్ రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొండయ్య, పాపిరెడ్డి, సూర్య పెద్దిరాజు, లావణ్య,రాధ, ముంతాజ్ బేగం, నరసిం హులు, సుదర్శన్ రెడ్డి, సుధీర్, పెద్దిరెడ్డి, పాములేటి, భాస్కర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి,హాజువల్లి,బ్యాంకు నరసింహులు, దినేష్, జయన్న, శివరాం రెడ్డి, వెంకటేష్, లక్ష్మణ్ నాయుడు, శ్రీనివాస నాయుడు, వెంకట ప్రసాద్ నారా యణరెడ్డి, రవికుమార్ నాయుడు, రవీంద్ర, చెంగయ్య, ఆంజనేయులు, రాముడు, రంగనాయ కులు,అంకాల్, బాలరాజు, భాస్కర్, హరి,రాజారెడ్డి, కృష్ణయ్య, పెద్ద సంజీవ, లక్ష్మయ్య, భాస్కర్ రెడ్డి,వెంకటేష్ నాయుడు, అంకాల్, వెంకటశివుడు,వెంకటరాముడు, ఆచారి, దాసి, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, దేవ గుడి కుటుంబ అభిమానులు, పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రతపై అవగాహన



**వేంపల్లె మేజర్ న్యూస్:** ఇడుపులపాయ ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. బుధవారం చెరుకాంపల్లి గ్రామంలో.. ఎన్ఎస్ఎస్-3 అధికారి డాక్టర్ జీ.విశ్వనాధరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులు స్వచ్ఛ భారత్ నిర్వహించారు. రామాలయం, తదితర ప్రాంతాల్లో చెత్తా చెదారాన్ని తొలగించారు. అనంతరం పరిసరాలను శుభ్రత పాటించాలని.. ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రామస్వామిపల్లి ఎస్టీ కాలనీ వాసుల సమస్యల పరిష్కారానికి కృషి

### సిద్దవటం తహసీల్దార్ మురాషావలి



**సిద్దవటం మేజర్ న్యూస్ :** మండలంలోని పెద్దపల్లి గ్రామ పంచాయతీ పరిదిలోని రామస్వామిపల్లి ఎస్టీ కాలనీ వాసుల సమస్యల పరిష్కరానికి కృషి చేస్తానని తహసీల్దార్ మురాషావలి తెలిపారు. ఇటీవల రామస్వామిపల్లి ఎస్టీ కాలనీ వాసులు తమకు ఇండ్ల స్థలాలు కేటాయించాలని, ఆధార్, రేషన్ కార్డులను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తహసీల్దార్ మురాషావలి బుధవారం రామస్వామిపల్లి ఎస్టీకాలనీని సందర్శించారు. ఎస్టీ కాలనీ వాసులు తమ పిల్లలకు వివాహాలు అయి ఉన్నాయని వారికి ఇండ్ల స్థలాలు, ఆధార్ కార్డులు,రేషన్‌కార్డులులేవన్నారు. ఒకే ఇంటిలో ఉమ్మడి కుటుంబాలు నివసిస్తున్నామని తమకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. అంతే గాకుండా తమ గ్రామం అటవీ ప్రాంతంలో ఉండటంతోసరైన విద్యుత్ సదుపాయం లేదన్నారు. నెట్ వర్క్ లేని కారణంగా ఫోన్లు సరిగా పనిచేయవని విన్నవించారు. పక్కా గృహాలు మంజూరు చేసేందుకు ముందుగా చర్యలు తీసుకుంటామని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తహసీల్దార్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్ఐ అనురాధ, వీఆర్వో నాని, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఆర్థిక బకాయిల సాధన కోసం ఉద్యమ బాట

### - రాజంపేట ఏపి జెఏసి చైర్మన్ వెంకట రమణ



**రాజంపేట ప్రతినిధి మేజర్‌న్యూస్ :** ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక,పెన్షనర్లకు చెల్లించాల్సిన డిఎ, పిఆర్‌సి, సరెండర్ లీవ్ ఏపిజిఎల్ఐ పిఎఫ్ మెడికల్ రీయింబర్స్మెంట్ తదితర బకాయిల సాధన కు పోరు బాటకు సిద్ధమైనట్లు జెఏసి చైర్మన్ యస్. వెంకట రమణ తెలిపారు.ఈ మేరకు జెఏసి కార్యాచరణలోభాగంగా ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ రాజంపేట లోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలల్లోఉద్యోగ ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరు కావడం జరిగిందనిఅన్నారుఈసందర్భంగా జెఏసి నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రవి కుమార్, రమణయ్య , ఆదినారాయణ లతో పాటు రాజం పేట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయినులతో, ప్రభుత్వ ఆసుపత్రి,మునిసి పాలిటీ సిబ్బంది తో కలిసి నిరసన వ్యక్తం చేశారు.అనేక ప్రాతినిధ్యాలు, పోరాటాలు చేసిన ప్పటికీ ప్రభుత్వం లో చలనం లేదని విమర్శిం చారు.ఉద్యోగులను పట్టించు కోకండా నిర్లక్ష్యం గా వ్యవహరి స్తోందని అన్నారు. సుమారుగా 23 వేల కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో సుమలత, లక్ష్మమ్మ,ఆది లక్ష్మీ, హైమావతి,సరిత తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల డిమాండ్స్ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి : నల్ల బ్యాడ్జిలతో నిరసన



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరు ఏపియన్ జీవో, ఏపి జెఏసి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్స్, ఐక్యకార్యాచరణ సమితి పిలుపు మేరకు బుధవారం నల్లబ్యాడ్జిలతో నిరసన కార్యక్రమంలో మైదుకూరు తహసీల్దార్ కార్యాలయంలో మైదుకూరు తాలూకా ఏపియన్ జీవో అధ్యక్షులు గజ్జల చంద్రమౌళి, సెక్రటరీ మాచనూరు రాఘవయ్య, అసోసియేటెడ్ అధ్యక్షులు మల్లికార్జున, కోశాధికారి లక్కినేని బాబు, నిరసన కార్యక్రమంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగున్నర సంవత్సరాలనుండి ఉద్యోగులకు రావలసిన డిమాండ్స్ గురించి తెలియజేశారు. మైదుకూరు తహసీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. 1. 12 వ పే రివిజన్ కమిషన్ అమలు చేయాలి. 2. జిపిఎఫ్, ఏపిజి ఎల్ ఐ, డిఏ, పిఆర్ సి ఏరియర్స్. 3. ఓపిఎస్ అమలు చేయడం,4. పింఛన్ దారులకు అడి షనల్ క్వాంటాం పెంచాలని,5. కాంట్రాక్టు ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని,6. ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని7. 11 వ పిఆర్ సి ఏరియర్స్ వెంటనే ఇవ్వాలని,8. ఈహెచ్ ఎస్ అన్ని నెట్ వర్క్ హాస్పిటల్ లో నగదు రహిత వైద్యం అందించాలని, చంద్రమౌళి, రాఘవయ్య లు తెలిపారు.పై డిమాండ్స్ అన్ని కూడ ముఖ్యమంత్రిచొరవ చూపి పరిష్కరించాలని వారు కోరారు, ఆలా కానీ పక్షంలో 20వ తేదీన జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించి ధర్నా చేస్తామని,27 వ తేదీన ఛలో విజయవాడలో ర్యాలీ ధర్నా చేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మైదుకూరుతాలూకా అధ్యక్షులు కార్యదర్శితో పాటు కార్యవర్గసభ్యులుపెంచల్‌రెడ్డి,రాజన్న, రామగుప్తా, ఆన్సర్‌బాషా, ఏపియన్ జీవో సభ్యులు, తహసీల్దార్ కార్యాలయంలోనీ ఉద్యోగులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ జిల్లా సేవాదళ్ చైర్మన్‌గా షేక్ అమీర్ భాష



**రాయచోటి, మేజర్ న్యూస్:** అన్నమయ్య జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ చైర్మన్‌గా రాయచోటి పట్టణానికి చెందిన షేక్ అమీర్ భాష ను నియమించారు. బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకస్ చేతుల మీదుగా నియామక పత్రాన్నిఆయన అందుకున్నారు. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షుడు అల్లా బకష్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ జిల్లా, రాష్ట్ర ,జాతీయ నాయకులు మన జిల్లాకు సందర్శించినప్పుడు, కార్యక్రమంలో పాల్గొన్నప్పుడు సేవలు అందించడంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని ఆయన కోరారు. అనంతరం జిల్లా సేవాదళ్ చైర్మన్ మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి సహకరించిన మీడియా చైర్మెన్ తులసి రెడ్డి, జిల్లా అధ్యక్షుడుఅల్లాబకష్, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షుడు మహమ్మద్ రఫిక్, కార్యదర్శి మహమ్మద్ అలీ, పట్టణ అధ్యక్షుడు ఖదర్ ఖాన్ లకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈసందర్భంగాఆయనమాట్లాడుతూకాంగ్రెస్ పార్టీలో వైయస్ షర్మిలమ్మరాకతోకార్యకర్తల్లో,కేడర్లోఉత్సాహం మరింత పెరిగిందన్నారు. కార్యక్రమంలో డిసిసి సెక్రటరీ బషీర్, మహిళా కాంగ్రెస్ కార్యదర్శి రవణమ్మ, డిసిసి ఉపాధ్యక్షురాలు అఫ్రీన్, జిల్లా మహిళా సేవా చైర్మన్ విజయ, పాల్గొన్నారు.

# బాలికలకు పరీక్ష సామాగ్రి పంపిణీ



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం లో పెండ్లిమర్రి గ్రామ సమీపంలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలోని ఇంటర్, పదవ తరగతి బాలికలకు బుధవారం వివేకానంద ఫౌండేషన్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ శ్రీ తేజ సాయి నాగ చరిత పుట్టినరోజు సందర్భంగా వారి తల్లిదండ్రులు బిజివేముల నాగేశ్వర్ రెడ్డి, ఉమా మహేశ్వరి లు ఈ కార్యక్రమానికి సహాయం చేశారన్నారు. దాతల సాయాన్ని సద్వినియోగం చేసుకుని బాగా చదువుకోవాలన్నారు. పరీక్షల పట్ల భయం విడనాడాలని సూచించారు. అనంతరం విద్యాలయంలో చదువుతున్న 65 మంది విద్యార్థినులకు పరీక్షలకు అవసరమైన ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్నులు, పెన్సిల్లు, రబ్బర్లు, మెండర్లు, పౌచ్ లు, హాల్ టికెట్ కవర్ లు వంటివి పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రెడ్డి జ్యోతి, ఉపాధ్యాయునిలు ప్రభావతి, ప్రీతి, బేబి సరోజ, పద్మజ, భారతి, నారాయణమ్మ, మరియమ్మ, ఉమాదేవి, సంస్థ ప్రతినిధులు బొజ్జ ప్రసాద్, స్వర్ణ రాజశేఖర్ పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ ఆది శంకరాచార్యుల విగ్రహ ప్రతిష్ట కార్య క్రమంలో ఎమ్మెల్యే కొరముట్ల

**రైల్వేకోడూరు మేజర్ న్యూస్** : రైల్వే కోడూరు మండలం కొత్త కోడూరులో నూతనంగా నిర్మించినటువంటి శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్యుల వారి ఆలయంలో స్వామివారి విగ్రహ ప్రతిష్ట సందర్భంగా ప్రభుత్వ విప్ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మా చేత విగ్రహ ప్రతిష్ట ను చేయడం మాకు ఎంతో ఆనందదాయకంగా ఉందని ఆయన అన్నారు. అలాగేబ్రాహ్మణ సమాక్య వారు మాట్లాడుతూమాకు అడిగిన తక్షణమే దేవాలయమునకు స్థలాన్ని కేటాయించిన ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులుకు, గుడి నిర్మాణానికి సహకరించిన ఉప మండల అధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజారెడ్డికి, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మేంబర్ ముప్పాళ్ళ హేమన వర్మ కి,ఉప సర్పంచ్ తోట శివ సాయి కి,అడ్వకేట్ సురేష్ బాబు కి, ఏపీటీడీసీ డైరెక్టర్ నాగేంద్రకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతూ,బ్రాహ్మణ సమాజం ఎప్పుడూ ఎల్లవేళలా వైస్సార్సీపీ పార్టీకి ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులుకు అండగా ఉంటామని వేదపండితులఆధ్వర్యంలోఆశీర్వచనాలుఆయనకు బ్రాహ్మణ సమాఖ్య సభ్యులు అందించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సిపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జగనన్న ఆరోగ్య సురక్షను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్ష -2ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలనీ వైకాపా మదనపల్లి నియోజకవర్గం సమన్వయకర్త నిసార్ అహ్మద్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని 13,14వ పరిధిలో వార్డు కౌన్సిలర్స్ ఫర్జానా రఫీ మరియు షేక్ షబానా కరీముల్లాల ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష-2 కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి నిసార్ అహమద్ ముఖ్య అతిథిగాహాజరయ్యారు. ముందుగా ఆయనకు వార్డు కౌన్సిలర్లు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య సంరక్షణకు ముఖ్యమంత్రి జగన్ అధిక ప్రాధాన్యతనిస్తున్నారని ఇందులో భాగంగా జగనన్న ఆరోగ్య సురక్షను రెండు దఫాలుగా నిర్వహించి ప్రజల వద్దకే వైద్యులు,వైద్య సిబ్బందిని పంపించి వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను అందజేస్తున్నారని కొనియాడారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి పని చేస్తున్నారని,త్వరలో జరుగబోవు ఎన్నికల్లో ఆయనను మరోసారి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మునిసిపల్ వైస్ చైర్మన్ నూర్అజాం,జేసిఎస్కన్వీనర్ బాబు బాబాజాన్,కౌన్సిలర్లుపాల్చంద్రశేఖర్, రాజేష్, శ్రీనివాసులు,ఖాజా,ఈశ్వర్నాయక్, వైఎస్సార్సీపీసీనియర్నాయకులు ఇర్ఫాన్ ఖాన్, గుండ్లురురఫీ,పసుపు రవి,కొత్తఇండ్లు ఇర్ఫాన్ పెద్దసంఖ్యలో వార్డు ప్రజలు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**

కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**

రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్, క్రైమ్,
రామసముద్రం,
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం,

కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్

ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


# శ్రీలక్ష్మి తిరుమలేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలో సాయినాథ్ శర్మ..



బండలాగుడు పోటీలు ప్రారంభిస్తున్న సాయినాథశర్మ

**కమలాపురం మేజర్ న్యూస్ :** వీరపనయినిపల్లి మండలం మొయిళ్ళ చెరువు గ్రామంలో కొండపై ఉన్న శ్రీ లక్ష్మీ తిరుమలేశ్వర స్వామి వారి ద్వితీయ వార్షికోత్సవ కార్యక్రమంలో పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ పాల్గొన్నారు, గ్రామం లోకి వచ్చిన సాయినాథ శర్మకు ఘనంగా స్వాగతం పలికిన ప్రజలు, స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు, గ్రామంలో ప్రజలంతాసుఖ సంతోషాలుకలిగిఉండాలనికోరుకు న్నట్లు తెలిపారు,సాయినాథ్శర్మను ఘనంగా సత్కరించినకమిటీసభ్యులు, అనంతరం బండలాగుడు పోటీలను ఆయన ప్రారంభించారు, ఆయనతో పాటు ఆయన అభిమానులు పాల్గొన్నారు..



స్వామివారిని దర్శించుకుంటున్న సాయినాథ్ శర్మ..

# చిట్వేలి తహాశీల్దారుగా జ్ఞానేశ్వరి



**చిట్వేలి మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా చిట్వేలి మండలం చిట్వేలి తహాశీల్దారుగా జ్ఞానేశ్వరి నియమితులయ్యారు చిట్వేలికి పదవి బాధ్యతలు స్వీకరించిన తర్వాత వీఆర్వోలతోనూ, బి.ఎల్ .ఓ వాళ్లతోను ఆమె ప్రత్యేకంగా సమావేశం కావడం జరిగింది .వెంటనే పోలింగ్ సెంటర్లను తనిఖీ చేయడానికి వెళ్లడం జరిగింది. చిట్వేలలో అనేక రకాల సమస్యలు తహాశీల్దార్కుస్వాగతంపలుకుతూఉన్నాయిఎండియు వాహనాల ద్వారా కొన్ని ప్రాంతాలలో బియ్యం పంపిణీ దాదాపుగా ఆరు నెలల నుంచి నిలిచిపోయినది చిట్వేలి తాసిల్దార్ ఆఫీస్ పరిసరాలుఅపరిశుభ్రంగాఉండడం,వీఆర్వోలుసచివాల యాలకునామమాత్రంగావెళుతూఎక్కువకాలం చిట్వేలి లోనే ఉంటున్నారుఅనేవిమర్శలుఎక్కువగాఉన్నాయినూతనంగా పదవి బాధ్యతలుస్వీకరించినతహాశీల్దార్అయినాసమస్యల పరిష్కారంలోచొరవచూపుతారనిమండలప్రజలు కోరుకుంటున్నారు

# అదనపు ఎస్పీ లోసారి సుధాకర్‌కు ఆత్మీయ సత్కారం



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్న్యూస్:** కడప జిల్లా నూతనంగా అడిషనల్ యస్.పి.గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ప్రముఖ కవి లోసారి సుధాకర్ ని కడప పోలీస్ గెస్ట్ హౌస్ లో కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత డి.కె.చదువులబాబు, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత గజ్జెల వెంకటేశ్వరరెడ్డి, ప్రతాప్ విద్యా సంస్థల అధినేత ప్రతాపరెడ్డి,వెంకటకాశేశ్వరెడ్డి కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోసారి సుధాకర్ పోలీసు అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూ సమాజంలో ఆయన చూసిన సంఘటనలకు స్పందిస్తూ విలక్షణమైన కవితలు వ్రాసి సమాజానికి అందిస్తున్నారన్నారు. ఆయన వ్రాసిన మూడు కవితా సంపుటాలకు పాఠకుల ఆదరణ, సాహితీవేత్తల ప్రశంసలు లభించాయన్నారు. సుధాకర్ రచనలు వివిధ విశ్వవిద్యాలయాల్లో పాఠ్యాంశాలుగాఉన్నాయన్నారు. ఉన్నత అధికారి గా బాధ్యతలునిర్వహిస్తూసాహిత్యసేవచేయడంఅభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలోప్రతాప్విద్యాసంస్థలఅధినేతప్రతాపరెడ్డి,వెంకటకాశేశ్వరెడ్డి పాల్గొన్నారు.


సూర్య

పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య
వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
ఈ నెంబర్లకు సంప్రదించండి


# యాత్ర సినిమా డైరెక్టర్ కు భూమి ఇవ్వడం సరికాదు...

తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి నాయకుడు దాసరిపల్లి జయచంద్ర రెడ్డి

**ములకలచెరువు,మేజర్న్యూస్:** తంబళ్లపల్లె నియోజకవర్గ టిడిపి నాయకుడు దాసరిపల్లి జయచంద్ర రెడ్డి బుధవారం విలేకరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రముఖ పర్యాటక కేంద్రం హార్స్ లీ హిల్స్ లో యాత్ర సినిమా డైరెక్టర్ మహీ రాఘవ 2 ఎకరాలు స్థలం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం మంచిది కాదని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం తీసుకున్న ఒక నిర్ణయం మీద ప్రజా వ్యతిరేకత వచ్చినప్పుడు వెనక్కి తగ్గితే గౌరవంగా ఉంటుందన్నారు. అలా కాకుండా మొండిగా ముందుకు వెళ్లి, పంతం నెగ్గించుకోవాలని చూస్తే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని, కొన్ని విషయాలలో గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాలు, అనుభవించిన ఫలితాలు చరిత్ర మనకు చెబుతుందన్నారు. నిజం గానే ఈ ప్రాంతంలో సినీ స్టూడియో నిర్మించాలంటే అన్ని పార్టీలు స్వాగతిస్తాయని, అందుకోసం హిల్స్ లో కాకుండా ఎక్కడైనా ప్రభుత్వం భూమి కేటాయించవచ్చున న్నారు. తంబళ్లపల్లెలో వైసిపి చేసిన తప్పిదాలు, ప్రజా వ్యతిరేకపనులేవారినిఓడిస్తాయని,రానున్న ఎన్నికలలో టిడిపి ప్రభుత్వం రావడం ఖాయమని టీడీపీ,జనసేన కార్యకర్తలు, అభిమానులు శక్తివంచన లేకుండా కృషి చేసి తంబళ్లపల్లెలో టీడీపీ జెండా ఎగరవేసి మా నాయకుడు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోవడం ఖాయం అని అన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జయచంద్ర రెడ్డి

# బాధ్యతయుతంగా పని చేయాలి

– ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ సాయి ప్రత్యూష

**వేంపల్లెమేజర్న్యూస్:** సచివాలయాల ఉద్యోగులు, సిబ్బంది బాధ్యతయుతంగా పని చేయాలని వైఎస్ఆర్ జిల్లా ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ సాయి ప్రత్యూష ఆదేశించారు. బుధవారం స్థానిక 1వ సచివాలయం, పంచాయతీ కార్యాలయంలోఆమెతనిఖీచేశారు. అనంతరం పారిశుధ్యం, డ్రైనేజీ, వీధిలైట్లు తదితర వాటిపై ఆరాతీసారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే సమయపాలన పాటించి, తమ విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. సమస్యల పరిష్కారానికి సచివాలయాలకు విచ్చేసేప్రజలపైదురుసుగా ప్రవర్తించవద్దన్నారు. ఎంపిడిఓ దివిజసంపతి, ఇఓపిఆర్డి మల్లికార్జునరెడ్డి, ఇఓ సుబ్బారెడ్డి తదితర సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజా పోరాటాలకు బాసటగా నిలవండి

– సిపిఐ ప్రాంతీయ కార్యదర్శి వెంకటరాములు



**వేంపల్లె మేజర్ న్యూస్:** ప్రజా సమస్యలే అజెండగా లక్ష్యంగా ప్రజా పోరాటాలు చేస్తున్న సిపిఐ పార్టీకి బాసటగా నిలవాలని ఆ పార్టీ పులివెందుల ప్రాంతీయ కార్యదర్శి వెంకటరాములు పిలుపునిచ్చారు. బుధవారం వేంపల్లెలో సిపిఐ పార్టీ నిధి సేకరణ కోసం ఆ పార్టీ నేతలు గడప గడపకు వెళ్లి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం, రాష్ట్రంలో ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను ఎండగడుతూ పాలకుల మెడలు వంచి సమస్యల పరిష్కారం చూపడంలో సిపిఐ పార్టీ ముందుండి పోరాటాలు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే నల్ల చట్టాలైన సిఏఏ, ఎన్ఆర్సీ రద్దుచేయాలని నిర్విరామంగా పోరాటాన్ని కొనసాగించిందన్నారు. అంతేకాకుండా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమస్యలైన ప్రత్యేకహెూదా.. కడప ఉక్కు కర్మాగారం, పోలవరం, రైల్వే జోన్లు తదితర అంశాల మీద ప్రభుత్వాలకు వినిపిస్తూ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలను గద్దె దింపేందుకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐకి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శులు బాషా, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# వల్లభ పాల డైరీ ప్రారంభించిన వైకాపా ప్రముఖులు



**పులివెందుల అర్బన్ మేజర్‌న్యూస్** : పులివెందుల పట్టణ పరిధిలో శ్రీరామ థియేటర్ రోడ్డు నందు నూతనంగా ఏర్పాటుచేసిన వల్లభ మిల్క్ డైరీ నీ పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి , చైర్మన్ వరప్రసాద్ ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్లు మరియు వైకాపా నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ పాల ఉత్పత్తుల తయారీలో పేరు ఎన్నికల వల్లభ పాల డైరీ ని ప్రారంభించడం శుభపరిణామమని వినియోగదారుల మన్ననలు పొందేందుకు నాణ్యతతో కూడినటువంటిపాలపదార్థాలను ప్రజలకు అందించి వ్యాపార సముదాయాలను అభివృద్ధి చేసుకోవాలని సూచిస్తూ పాల డైరీ యాజమాన్యని అభినందించారు. కార్యక్రమంలోపాలడైరీయాజమాన్యంవైకాపానాయకులుతదితరులు పాల్గొన్నారు

# అతిథి అధ్యాపకుల ఎంపిక

## ప్రిన్సిపాల్ డాక్టర్ పి. నారాయణ రెడ్డి గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ మైదుకూరు

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** అతిథి అధ్యాపకుల ఎంపిక ఈనెల 19న మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పొలిటికల్ సైన్స్, కంప్యూటర్ సైన్స్ కంప్యూటర్ అప్లికేషన్స్ సబ్జెక్టులను బోధించుటకు అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. నారాయణ రెడ్డి తెలిపారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు పోస్ట్ గ్రాడ్యుయేషన్ లో సంబంధించిన సబ్జెక్టు నందు 55% మార్కులతో ఉత్తీర్ణులైన వారు అర్హులు అనితెలిపారు.పీహెచ్డీ,నెట్, సెట్ పూర్తిచేసిన వారికి మరియు బోధన అనుభవం ఉన్నవారికి అధిక ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు ఈనెల 19వ తేదీ 2 గంటలకు మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆఫీసుకు తమయొక్కఒరిజినల్‌సర్టిఫికెట్లతోనేరుగాహాజరుకావాలనితెలిపారు. అభ్యర్థులకు డెమో,ఇంటర్వ్యూనిర్వహించిఎంపికచేస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నెలలో బోధించే పనిగంటలను అనుసరించి జీతం ఇవ్వబడును అని తెలిపారు

# జగనన్న పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించాలి

మరొకసారి జగనన్నను సీఎం చేయాలి – ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జగనన్న పాలనలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలే సుధీర్ రెడ్డి అన్నారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని అంబాభవాని దేవాలయం వీధి, గడ్డవీధి వద్ద అశేష జనవాహిని మధ్య నుంచి గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ప్రతి గడప గడపకు తిరుగుతూ అందరిని ఆప్యాయంగా పలకరిస్తూ అమ్మ ఏమైనా సమస్యలు ఉన్నాయా అని ప్రతి ఒక్కరిని అడుగుతూ ముందుకువెళ్లారు. అనంతరంఆయన మాట్లాడుతూ అర్హత ఉంటే చాలు జగనన్న కులం, మతం, పార్టీ అంటూ భేదం లేకుండా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేసిన ఘనత ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి దే అన్నారు. మళ్ళీ జగన్ రావాలి అందుకు ప్రజలు ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసి పల్ ఛైర్పర్సన్ వేల్పుల శివమ్మ, పట్టణ అధ్యక్షులు పోరెడ్డి మహేశ్వరెడ్డి ఉపాధి హామీ కౌన్సిల్ సభ్యులు పాలూరు నరసింహులు గారు,కౌన్సిలర్ బేపారి నూరున్నిసా,డాక్టర్ ఆగస్టీన్ రాజు,వైస్ చైర్మన్ మంగదొడ్డి సింగరయ్య,మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ పొచ్చిరెడ్డి రమణా రెడ్డి,వైఎస్సార్సీపీ నాయకులు పలువురు కౌన్సిలర్లు, కో అప్షన్ సభ్యులు, వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

# వైయస్సార్సీపి ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయండి

**పులివెందుల మేజర్‌న్యూస్** : వైఎస్సార్సీపీ ఆత్మీయ సమావేశం గురువారం నిర్వహించడం జరుగుతుందని పార్టీ కి చెందిన ప్రతి ఒక్క కుటుంబ సభ్యుడు తప్పకుండా హాజరై సమావేశాన్ని విజయ వంతం చేయవలసిందిగా మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్ పిలుపునిచ్చారు, ఈ సందర్భంగా చైర్మన్ వరప్రసాద్ మాట్లాడుతూ పులివెందుల లోని వైఎస్సార్ ఆడిటోరియం నందు వైఎస్ అవినాష్ రెడ్డి మరియు వైఎస్ మనోహర్ రెడ్డి, వైఎస్ మదన్ మోహన్ రెడ్డి అధ్యక్షతన ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరుగుతుంది,ఈ కార్యక్రమానికి వైఎస్సార్సీపీ కి చెందిన కౌన్సిలర్ లు, డైరెక్టర్ లు,మాజీ ప్రతి నిధులు, మిగతా అనుబంధ సంఘాలు , సచివాలయం కన్వీనర్ లు ,ట్రేడ్ యూనియన్, యువజన విభాగం, బూత్ కమిటీ, పాల్గొంటారని తెలియజేశారు.



మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

# పుల్వామా అమరవీరులకు హెల్పింగ్ మైండ్స్ బృందం ఘననివాళి

– వారి జ్ఞాపకార్థం ఫుడ్ బ్యాంకులో ఆహారం ఏర్పాటు




**మదనపల్లె,మేజర్ న్యూస్ :** పట్టెడు ఆహారం కోసం ఎన్నో ఆకలి కడుపులు ఎదురుచూస్తూ ఉన్నాయి. నిరుపేదలు,అభాగ్యులు,అన్నార్థుల ఆకలి తీర్చడానికి పుల్వామా ఘటనలో అమరులైన దేశ సైనికుల జ్ఞాపకర్థంగా మదనపల్లి ఆర్టీసీ బస్టాండులో ఏర్పాటు చేసిన ఫుడ్ బ్యాంక్ ఎంతో మంది ఆకలి తీరుస్తుంది. నేటితో ఫుడ్ బ్యాంక్ సేవలు నాలుగేళ్లు పూర్తి కావడంతో హెల్పింగ్ మైండ్స్ బృందం ఫుడ్ బ్యాంకులో ఆహారం అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ పుల్వామా ఘటనలో అమరవీరుల జ్ఞాపకర్థంగా ఏర్పాటు చేసిన ఫుడ్ బ్యాంక్ ఎంతో మంది ఆకలి తీర్చడం చాలా ఆనందంగా ఉందని, హెల్పింగ్ మైండ్స్ సభ్యులు, మదనపల్లి చుట్టూ పక్కల ప్రాంతాల వారు పుట్టినరోజు,శుభకార్యాలుసమయంలోముందుకు వచ్చి అన్నార్తుల ఆకలి తీర్చడానికి ఫుడ్ బ్యాంకులో ఆహారం అందుబాటులో ఉంచుతూ తమ గొప్ప మనసును చాటుకున్నారని,ఫంక్షన్లలో ఆహారం మిగిలిన వృధా చేయకుండా ప్యాక్ చేసి ఫుడ్ బ్యాంకులో ఉంచితే కొంతమంది ఆకలి తీర్చవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు ఇలియాజ్,పవన్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# తన ఎన్నికల ప్రచారంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలి

– ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** వైసీపీ ప్రొద్దుటూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా తాను 3వ సారి పోటీ చేస్తున్న తరుణంలో నేటి నుంచి నిర్వహించే తన ఎన్నికల ప్రచారంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని మున్సిపల్ చైర్మన్ ఛాంబర్‌లో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఏప్రిల్ నెలలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో నేడు స్థానిక రామలింగేశ్వర స్వామి ఆలయంలో పూజలు నిర్వహించి, అమ్మవారి శాలలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించి ప్రచారం నిర్వహిస్తున్నామని, ఉదయం 8.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమంలో ఎంపీ అవినాష్ రెడ్డి, కడప జిల్లా వైసీపీ అధ్యక్షుడు కడప మేయర్ సురేష్ బాబు, మైదుకూరు ఎమ్మెల్యే రఘు రామిరెడ్డి హాజరవుతున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు నియోజకవర్గ ప్రజలంతా కూడా భాగస్వాములై మరోసారి తనను మరోసారి ఎమ్మెల్యేగా లక్ష ఓట్ల మెజారిటీతో ఆశీర్వదించాలని కోరారు. ప్రతి ఇంటికి వైసీపీ సంక్షేమం, ప్రొద్దుటూరు నియోజకవర్గంలో తన హయాంలో అభివృద్ధి చేసి వుంటే, ప్రతి వార్డులో, ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించి వుంటే తనకు ప్రజలు మద్దతుగా నిలవాలని సూచించారు. తాను పార్కుల అభివృద్ధి, కాల్వల అభివృద్ధి, పైపులైన్ ఆధునీకరణ, మార్కెట్, బస్టాండ్ ఆధునీకరణ, వైఎస్ఆర్ కాలేజీలో అభివృద్ధి కార్యక్రమాలు, నాడు నేడుతో పాఠశాలల అభివృద్ధి, సచివాలయాలతో ప్రజల వద్దకు పాలన, వాలంటీర్లతో ఇంటి వద్దకే పథకాలు అందించిన వైనాన్ని గుర్తించాలని వివరించారు. టిడిపి నాయకులు తాను చేసిన అభివృద్ధిని కాకుండా తాను అవినీతి పరుడని ఆరోపిస్తున్నారన్నారు. ప్రజలు నిజానిజాలు గుర్తించాలని తెలిపారు.

# వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవికి ఘనంగా పూజలు

**రాజంపేట ప్రతినిధి మేజర్ న్యూస్ :** రాజంపేటలోని డిబిఎన్ పల్లి ప్రాథమిక పాఠశాల నందు వసంతం పంచమి సందర్భంగా సరస్వతి దేవి విగ్రహానికి అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అలంకరించి పిల్లలందరి చేత పుష్పాలు తో అమ్మవారిని పూజించి సరస్వతి దేవి శ్లోకం పిల్లలచేతపట్టించిఅనంతరం వారికి తీర్థప్రసాదాలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బయ్య గారి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు నంద్యాల జిల్లా ఇన్చార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ సరస్వతి దేవి కృపా కటాక్షాలు మన పైన ఉంటే అన్ని అందరి కృపాకటాక్షాలు ఉన్నట్టేఎందుకంటేఅన్నిటికన్నా ముఖ్యమైనది జ్ఞానం మనకు ఏనుగులతో కూడిన జ్ఞానాన్ని సమపాధించుకుంటే జీవితంలో ఉన్నత స్థితికి ఎదగచ్చని చదువులు తల్లి సరస్వతికి ప్రతినిత్యం నమస్కరించి అమ్మవారి యొక్క శ్లోకం పట్టించుకుంటే మంచి జరుగుతుందని అన్నారు చదువులు బోధించే విద్యాలయాల్లో సరస్వతీదేవి నిలయమై ఉండాలని ఉద్దేశంతో రాజంపేటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాలలో డిబిఎన్ పల్లి పాఠశాలలో మందరం రాచపల్లి పాఠశాలలో



అమ్మవారి విగ్రహాలు ప్రతిష్టించి ఆలయాలను తన సొంతఖర్చులతోనిర్మించడంజరిగిందని పోతుకుంట రమేష్ నాయుడు ఈ సందర్భంగా వారు తెలియజేశారు ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు చంద్రారెడ్డి పరిమళా మాదాలస విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# శ్రీ బాలశివ డిగ్రీ కళాశాలలో బ్లాక్ డే రోజున అమరవీరులకు నివాళులు

- వారి త్యాగం మరువలేనిది- పుల్వామా దాడిలో అసువులు బాసిన అమరవీరులకు నివాళులర్పించిను భూమిరెడ్డి రవి కళ్యాణ్ ,శ్రీ బాలశివ కళాశాల వైస్ ప్రిన్సిపల్ ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్

- నేటితో పుల్వామా దాడికి ఐదేళ్లు.. ఉగ్ర ఘాతుకానికి 40 మంది సైనికులు బలైన రోజు



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** మైదుకూరులోని వనిపెంట రోడ్ లో ఉన్నటువంటి శ్రీబాలశివ యోగేంద్ర మహారాజ్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలోఫిబ్రవరి 14బ్లాక్, డేసందర్భంగా బాలశివకళాశాల ప్రిన్సిపల్,ఎస్ బి సురేష్ బాబు ఆదేశాల మేరకు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ,వైస్ ప్రిన్సిపల్ భూమిరెడ్డి రవికళ్యాణ్ అమరవీరులకు మౌనం పాటించి సెల్యూట్ చేసి ఘనంగానివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా భూమిరెడ్డి రవి కళ్యాణ్ విద్యార్థినీ విద్యార్థులతో మాట్లాడుతూ వీరుల త్యాగం మరువలేనిది అని సోల్జర్స్ యొక్క జీవితగ మ్యాలు వారి త్యాగ ఫలితాలు విద్యార్థుల పుస్తకాల్లో చేర్చాలని భార్య బిడ్డలు తల్లిదండ్రులనువదిలి దేశ రక్షణ కోసమే నిరంతరం ఎండ గాలిఅనక ఎముకలు కొరికే మంచు ప్రదేశాలలో దేశ రక్షణకు పాటుపడుతున్న ఆర్మీ సోల్జర్స్ కు మనంఎంత చేసినా తక్కువే నని విద్యార్థుల తమ జీవితంలో పోలీస్, ఆర్మీ, కావాలని ఎంతో ఆశగాఉంటారు. వాటి ఆశ కంటే ముందు దేశభక్తినిపెంపొందించుకోవాలని తెలిపారు. ఫిబ్రవరి 14 లవర్స్ డే అన్న ఆంగ్లేయుల సంస్మృతిని విడనాడి బ్లాక్ డే రోజు గురించి మనం తెలుసుకోవాలనిజమ్మూ కశ్మీర్‌లో సైనిక బలగాలే లక్ష్యంగా ఉగ్రమూకలు నిరంతరం దాడులకు పాల్పడుతుంటాయి. అయితే, ఏకంగా సైనిక వాహనశ్రేణినే టార్గెట్ చేస్తూ ఉగ్రవాదులు దాడికి పాల్పడి 40 మంది సైనికులను పొట్టనబెట్టుకున్న ఘటన 2019 ఫిబ్రవరి 14న చోటుచేసుకుంది. పాక్ ఉగ్రవాదులు దుశ్చర్యకు సైనికులు బలయ్యారు. ఓ మలుపు వద్ద పేలుడు పదార్థాలతో కూడిన వాహనంతో వేగంగా కాన్వాయ్‌లోకి ప్రవేశించిన ఫిదాయి.. తనను తాను పేల్చుకుని దారునికి పాల్పడ్డాడు. ఈ ఘటనతో యావత్ దేశం శోకంలో మునిగిపోయింది.సరిగ్గా ఐదేళ్ల కిందట ఫిబ్రవరి 14న జమ్మూ కశ్మీర్‌లోని పుల్వామాలో సైనిక వాహన శ్రేణిపై పాకిస్థాన్‌కు చెందిన జైషే మొహమ్మద్ ఉగ్రవాదులు ఆత్మాహుతికి దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్)కి చెందిన 40 సైనికులు బలయ్యారు. జమ్ము-శ్రీనగర్ జాతీయ రహదారిపై లేథిపుర (అవంతిపురా సమీపం)లో 2019 ఫిబ్రవరి 14న సాయంత్రం 4 గంటల ప్రాంతంలో ఈ ఘాతుకం చోటుచేసుకుంది. జమ్మూ నుంచి సైనికులు శ్రీనగర్‌కు వెళ్తుండగా ఈ ఆత్మాహుతి దాడి జరిగింది.ఆత్మాహుతి దాడికి కశ్మీరీ ఉగ్రవాది ఆదిల్ అహ్మద్ దార్‌ను వినియోగించారు. ఆత్మాహుతి దాడిలో పాల్గొన్న ఆ ఉగ్రవాది కూడా హతమయ్యాడు. పక్కా వ్యూహంతోనే ఉగ్రవాదులు దాడికి పాల్పడినట్టు దర్యాప్తులో తేలింది. సీఆర్పీఎఫ్ వాహనాలను లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాది అదిల్ అహ్మద్ దార్, తన వాహనాన్ని జాతీయ రహదారిపై కల్వర్టు పక్క నుంచి కాన్వాయ్‌కి ఎడమవైపు నుంచి ప్రవేశించాడు. జాతీయ రహదారికి అనుబంధ మార్గం నుంచి అవంతీపొర సమీపంలో లాటూ గుండా అతడు వచ్చినట్టు పోలీసులు గుర్తించారు. సీఆర్పీఎఫ్ కాన్వాయ్‌లోకి ప్రవేశించిన ఉగ్రవాది, మొదటి బస్సును దాటుకుంటూ ఎడమ వైపు నుంచి ఐదో వాహనాన్ని ఢీకొట్టాడు. ఉగ్రదాడి జరగడానికి ముందు స్థానిక యువకులు దాదాపు 10 నిమిషాల పాటు సీఆర్పీఎఫ్ వాహన శ్రేణిపై రాళు రువ్వారు. ఈ సమయంలోనే పేలుడు పదార్థాలతో ఉన్న కారును నడుపుకుంటూ వచ్చిన ఉగ్రవాది, సీఆర్పీఎఫ్ వాహన శ్రేణిలోని ఐదో బస్సును ఢీకొట్టాడు.దాడికి అనువైన ప్రదేశాన్ని కూడా వ్యూహాత్మకంగానే ఉగ్రవాదులు ఎంపిక చేసుకున్నారు. జమ్మూ-శ్రీనగర్ రహదారిలో లెత్‌పోరా వద్ద రోడ్డు చాలా వాలుగా ఉంటుంది. ఈ ప్రదేశంలో వాహనాలు నెమ్మదిగా వెళ్తాయి. సీఆర్పీఎఫ్ కాన్వాయ్ సైతం నిదానంగా వెళ్తుందని ముందే అంచనా వేసిన ఉగ్రవాది 78 వాహనాల కాన్వాయ్‌లోని 5వ బస్సును లక్ష్యంగా చేసుకొని ఆత్మాహుతి దాడికి పాల్పడ్డాడు. ఈ ప్రదేశంలో ఎటువంటి సీసీ కెమేరాలు లేకపోవడంతో వారి పని మరింత సులువైందిఅని తెలపడం జరిగింది.

# పెళ్లి సందడిలో వైకాపా నాయకులు



**పులివెందుల మేజర్ న్యూస్ :** పులివెందుల పట్టణ పరిధిలో వి జె ఫంక్షన్ హాల్ లో జరిగినటువంటి పెళ్లి వేడుకలలో పులివెందుల వైకాపా నాయకులు హాజరయ్యారు. బుధవారం వైకాపా నాయకులు పెద్ద కుడాల గంగాధర్ రెడ్డి కుమారుడు సాయి వివాహ వేడుకల్లో పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి చైర్మన్ వరప్రసాద్ ఏపీ సివిల్ సప్లైస్ డైరెక్టర్ గంగాధర్ రెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప కౌన్సిలర్ కోడి రమణ లు ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# మోపూరి బాల వీరమ్మ మృతికి రెడ్యం సోదరుల సంతాపం





**మైదుకూరు మేజర్ న్యూస్ :** చెన్నూరు మండలం, రాచి న్నాయపల్లె గ్రామానికి చెం దిన మా సమీప బంధువు మోపూరు బాల వీరమ్మ (87) మృతికి ఏపీ ఎస్ ఆర్టీసీ మాజీ జోనల్ చైర్మన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, కేసీ కెనాల్ ప్రాజెక్ట్ వైస్ చైర్మన్‌రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి, దువ్వూరు సింగల్ విండో మాజీ అధ్యక్షులు తుమ్మల మస్తాన్ రెడ్డి లు ప్రగాఢ, సాను భూతి సంతాపాన్ని వ్యక్త పరిచారు. రాచి న్నాయ పల్లెలోనివారి స్వగృహం లో బుధవారం సాయంత్రం వారు మోపూరు బాలవీరమ్మ మృత దేహంపైపూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. తధనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఎం



సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్టిక్కర్లనుఆవిష్కరించిన దృశ్యం

**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** జమ్మలమడుగు పట్టణంలో ఉన్నటువంటి చుట్టుపక్కల ప్రజలందరూ నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఎం పార్టీకి విరివిరిగా విరాళాలు ఇచ్చి ఆదుకోవాలని పాత బస్టాండ్ ఆటో స్టాండ్ వద్ద స్టిక్కర్లను విడుదల చేసిన సిపిఎం పట్టణ కార్యదర్శి ఏసుదాసు ఈ సందర్భంగా ఆయన ప్రచార స్టిక్కర్లను అతికించడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూనిత్యం పెరుగుతున్న ధరలతో తరుగుతున్న ఆదాయాలతో నిరుద్యోగులు సామాన్యులు సతమొదమవుతున్నారు. ఎవరో కొద్దిగా బడా కార్పొరేట్ బాబులు తప్ప మధ్య తరగతుల ప్రజలందరూ రకరకాల ఎదుర్కొంటున్నారు. రాష్ట్ర మొత్తం కరువు పొరల్లో చిక్కుకుపోయింది. వైద్యం ,విద్యా ఖరీదు సరుకులు అయ్యాయి. విద్యుత్ ఛార్జీలో తడిసి మూపెడు అవుతున్నాయి. దళితులు మహిళ మనాదులు ఇతర బలహీన వర్గాల నిర్లక్ష్యానికి అవమానాలకు అత్యాచారాలకు దాడులకు గురవుతున్నారు తప్ప ఈ కష్టాలను తీర్చే చర్యలు గురించి శాశ్వత పరిష్కారాల గురించి ఈ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచించడం లేదు కొన్ని స్కీములను అమలు చేస్తే చాలు అన్నట్టు వాటితోనే మన అందరి సమస్యలు తిరుపతాయన్నకు వ్యవహరిస్తున్నారు భూములను గనులను కట్టబెడుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వా మన రాష్ట్రాన్ని రెండు ముక్కలు చేసిన తర్వాత విభజన చట్టంలోని హామీలను కేంద్ర ప్రభుత్వ అమలు చేయకుండా నిరాకరిస్తుంది. ఐదు కోట్ల మంది రాష్ట్ర ప్రజలకు నిలువునా మోసం చేసిన కేంద్రాన్ని ఆ విషయంలో నిలదీయ కుండా రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పార్టీలుగా చలామణి అవుతున్నారే తప్ప కేంద్రాన్ని ప్రశ్నించలేని విధంగా తయారవుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో కమ్యూనిస్టు పార్టీ సిపిఎం మన రాష్ట్ర ప్రయో జనాల కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ద్రోహాన్ని ధైర్యంగా ఎండగడుతూ ప్రజల్ని చైతన్యవంతం చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా జమ్మల మడుగు పట్టణం అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ ఈ డిమాండ్స్ దిశగా అడుగులు వేస్తుందన్నారు. డిమాండ్స్:- .జమ్మల మడుగు ప్రాంతం అభివృద్ధి కోసం స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని.. నియోజవర్గంలోని మైల వరంలో టెక్స్టైల్ పార్కు అభివృద్ధి చేయాలని.... మైలవరం జలాశయం పరిసరాల ప్రాంతాలు అభి వృద్ధి చేయాలని... జమ్మలమడుగు ప్రాంతంలో టెక్స్‌టైల్ మినీ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని... మైనింగ్ ఇండస్ట్రియల్ ఏర్పాటు చేయాలని...ఏపీ టూరిజం గండికోట ప్రాంతనీ వేగవంతంగా అభివృద్ధి చేయాలనివ్యవసాయ రైతులకు నీటి కాలువలను అభివృద్ధి పనులు చేపట్టాలని.జమ్మల మడుగు ప్రాంత కార్మిక వర్గా నికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని..గండికోట రాజోలు ప్రాజెక్టు ముంపు ప్రాంతా వాసులకు పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని.. జమ్మలమడుగు ప్రాంతంలో ఉన్న 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్ ను అభివృద్ధి చేయాలని.. జమ్మలమడుగు పట్టణం లో ప్రభుత్వ నర్సింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని కావున మన పట్టణం అభివృద్ధి కోసం సిపిఎం పార్టీ చేస్తున్న పోరాటాలకు సహాయ సహకారాలు అందించాలని కోరుతున్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు విజయ్ వినయ్ కుమార్ ,దివాకర్ ,అబ్రహం ,బాబు,మున్నా ,భాష , సుద్దపల్లే తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పరిపల్లి సాయి కుమార్ పరామర్శించిన పంతగాని

**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్:** రైల్వే కోడూరు మండలం ఉప్పర్పల్లి పంచాయతీకి చెందిన సాయి కుమార్, కడప చెన్నై ప్రధాన రహదారిలో పక్కనున్న పుల్లంపేట మోడల్ స్కూల్ దగ్గర మంగళవారం బైక్ మీద పోవు చుండగా, ఎదురెదురుగా రెండు బైకులు ఢీకొనడంతో ఆక్సిడెంట్ అయింది. సాయి కుమార్ గాయాలతో బయటపడ్డాడు, అతనిని తిరుపతి పట్టణంలోని సంకల్ప హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకుని హుటాహుటిన కోడూరు తెలుగుదేశం పార్టీ నాయకులు, రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ హాస్పిటల్‌కివెళ్లిసాయికుమార్నిపరమర్శిండాక్టర్స్‌కి మెరుగైన వైద్యం అందించాలని కోరారు.ఆయనతోపాటుటిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బంగారు ముని రెడ్డి చేతుల మీదుగా గేమ్స్ క్లబ్, కూనార్ టీ హౌస్‌ను ప్రారంభం



**ప్రొద్దుటూరు, మేజర్ న్యూస్:** స్థానిక జమ్మలమడుగు బైపాస్ రోడ్ లో గంగమ్మ దేవాలయం ఎదురుగా డాక్టర్ కాల్వ నాగేంద్ర నూతనంగా నిర్మించిన గేమ్స్ క్లబ్, కూనార్ టీ హౌస్ ను బుధవారం మున్సిపల్ వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీ దేవి, 11 వ వార్డు ఇంచార్జ్ కసిరెడ్డి మహేశ్వర్ రెడ్డి, రెండో వార్డ్ వైఎస్ఆర్సిపి యువ నాయకుడు గురునాథరెడ్డి, హేమ కుమార్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## జనసేనలో 50 కుటుంబాలు చేరిక



**జమ్మలమడుగు మేజర్ న్యూస్ :** నియోజకవర్గ పరిధిలోనిమైలవరం మండల కేంద్రంలోని సాయిబాబా దేవాలయం వద్ద 50 కుటుంబాలు జనసేన పార్టీ యువ నాయకులు నల్లంశెట్టి నాగార్జున, దేరంగుల జగదీష్ ఆధ్వర్యంలో చేరారు. బుధవారం సాయంత్రం మైలవరం మండలం కు చెందిన యువత పిలుపు మేరకు జమ్మలమడుగు యువ నాయకులు వెళ్లి జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నల్లంసెట్టి నాగార్జున, దేరంగుల జగదీష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీకి ఆదరణ పెరుగుతుందన్నారు. మా అధినేత పవన్ కళ్యాణ్ నమ్మి పార్టీలో చేరే ప్రతి ఒక్కరికి స్థానికంగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కులమత బేధాలు లేకుండా ప్రతి ఒక్కరికి పార్టీలో ఆదరణ ఉంటుందన్నారు. జమ్మలమడుగు నియోజక వర్గంలో మేము కూడా అందరిని కలుపుకొని ముందుకు పోతామని చేరే వారు కూడా పార్టీలో సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారు నాగరాజు, ఆంజనేయులు, భాను నాయక్, శోభ రామయ్య, మేఘ నాయక్ ,శివ నాయక్, డి.నాయక్ ,ఆసన్న, స్వామి, శేఖర్, శీను నాయక్ ,ప్రసాద్, రాముడు నాయక్, నాయక్, వెంకటేష్ నాయక్, రాము నాయక్ , వివేక్ నాయక్ ,కిరణ్, నందు నాయక్ ,రఫీ, బాలు కలరు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం కమిటీ మెంబర్ పవన్ కుమార్జనసైనికులు ఉదయ్ కుమార్, వీర శివకుమార్, తరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

**లక్కిరెడ్డిపల్లి మేజర్న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగులు పెన్షనర్ల న్యాయపరమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని లక్కిరెడ్డిపల్లె తాలూకా ఏపీ ఎన్జీవో అధ్యక్షుడు బలరామరాజు పేర్కొన్నారు. బుధవారం లక్కిరెడ్డిపల్లి తాసిల్దార్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు పెన్షనర్లు ఉద్యోగస్తుల దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఉద్యోగుల డిమాండ్ పరిష్కరించాలన్నారు. ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లుకు రావాల్సిన బకాయిలు ప్రభుత్వ వెంటనే విడుదల చేయాలన్నారు. అలాగే కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులేషన్ సమాన పనికి సమాన వేతనం సమస్యలు పరిష్కరించాలన్నారు. పెన్షన్లకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం తాసిల్దార్ కుమారస్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్జీవో ఉపాధ్యక్షుడు దేవదానం, పెన్షనర్ల సంఘం తాలూకా అధ్యక్షులు వెంకటరమణ, ఎన్జీవో నాయకులు సాహెబ్ రహీం, వెంకటేష్ డిటి రెడ్డయ్య వీఆర్వోలు ఉద్యోగ సంఘాలు పాల్గొన్నారు



## శివరాత్రి త్రిమూర్తి శివ జయంతి వేడుకలు



**ములకలచెరువు,మేజర్న్యూస్ :** ములకలచెరువు మండల కేంద్రంలోని వినాయక నగర్లో బుదవారం మహాశివరాత్రి త్రిమూర్తి శివ జయంతి సందర్భంగా ప్రజాపిత బ్రహ్మకుమారియ ఈశ్వరీయ సుగంధ, కమల ఆధ్వర్యంలో సోమనాథేశ్వర వజ్రలింగ రథయాత్ర మహాశివరాత్రి త్రిమూర్తి శివ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశ్వకళ్యాణం చేసి ఈ ప్రపంచంలోని అందరికి సుఖం, శాంతి చేకూరాలని ఆ పరమాత్ముడు సందేశం ఇచ్చారు. జ్యోతి ప్రజ్వలన జరిపి, ఆపరమాత్మ శివుడు ఈ భూమి పైన వచ్చిన ఈ రోజు కనుక శివ పరమాత్మ జన్మదినం జరుపుకొని అనంతరం జ్యోతి ప్రజ్వలన భక్తులను ఆకట్టుకున్నారు. ఈశ్వరీయ సేవలో బ్రహ్మకుమారీలు పాల్గొన్నారు.

## ప్రీమియర్ షో గా బాలీవుడ్ బ్లాక్ బస్టర్ గదర్-2

**కడప మేజర్న్యూస్ :** తెలుగు ఎంటర్టైన్మెంట్ ఇండస్ట్రీలో అత్యంత ఆదరణ పొందినఛానళ్లలో ఒకటైన జీ తెలుగు తన ప్రేక్షకులను అలరించేందుకు అందివచ్చిన ప్రతిఅవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటోంది. వారం వారం సరికొత్త సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు మరో బ్లాక్బస్టర్ హిట్ ను ఈ ఆదివారం కానుకగా అందించనుంది. 2023లో బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించిన గదర్-2 ని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా తెలుగులో ప్రసారం చేయనుంది. ఎమోషనల్ ఎంటర్టైనర్ గదర్ 2, ఫిబ్రవరి 18 ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు, మీ జీ తెలుగులో ప్రసారం కానుంది. దీనికోసం తెలుగు ప్రేక్షకులుఎంతగానో ఎదురుచూస్తున్నారు. అనిల్ శర్మ దర్శకత్వంలో 2001లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'గదర్: ఏక్ ప్రేమ్ కథ'కు సీక్వెల్గా ఈ సినిమా తెరకెక్కింది. బాలీవుడ్ స్టార్యాక్టర్స్ సన్నీ డియోల్, అమీషా పటేల్, ఉత్కర్ష్ శర్మ నటించిన ఈ చిత్రం ప్రేక్షకులకు అదిరిపోయే వినోదాన్ని పంచడానికి సిద్ధమైంది.

## చైతన్య సంస్థలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**మదనపల్లె,మేజర్న్యూస్ :** పట్టణంలోని దేవతా నగర్ నాలుగవ రోడ్డులో ఉన్నటు వంటి చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నడపబడుతున్న ముత్తు ఆంగ్ల మాధ్యమ పాఠశాల యందు బుధవారం ఘనంగా వసంత పంచమి వేడుకలు సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్, కోశాధికారి గిరిజమ్మాల్,అడ్మినిస్ట్రేటివ్ డైరెక్టర్ డాక్టర్ జి.వి.ఎస్ బాబు,జనరల్ సెక్రెటరీ ఏ.కవితా రాణి గారు మరియు ముత్తు ఆంగ్ల మాధ్యమా పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు సరస్వతీ పూజతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సంస్థలో నిరాధారణ గురైన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు ఎంపీ ఆనందన్ మాట్లాడుతూ మాఘ మాసంలో వచ్చే ఉత్తరాయణ శుక్ల పంచమిని వసంత పంచమిగా జరుపుకుంటామనీ,ఈ రోజున సరస్వతీ పూజలు చేసి ఆరు నెలల పిల్లవాని నుంచి ఆరు సంవత్సరాల పిల్లవానికి కొత్తగా విద్యను ప్రారంభిం చుటకై అక్షరాభ్యాసం నిర్వహిస్తారు. చదువుల తల్లి సరస్వతి దేవి యొక్క కృపాకటాక్షాలు విద్యార్థినీ, విద్యా ర్థులపై ఉండాలని వారి అనుకున్న లక్ష్యాలను సమర్థవంతంగా సాధించా లని, పిల్లలందరినీ ఆశీర్వదిం చారు.చైతన్య స్వచ్ఛంద సేవా సంస్థ నిరంతర దాతలైనటువంటి డాక్టర్ సాయి కిషోర్ వసంత పంచమి వేడుకలుగాను 100 నోటు పుస్తకాలను వితరణ చేశారు.అదేవిధంగా రిటైర్డ్ సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి రూ.వెయ్యి విలువ చేసే పలకలను వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు విద్య యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తూ పాటలు పాడి అందరిని ఆకట్టుకున్నారు.





## గోవులు రోడ్లపై తిరగకుండా చర్యలు

– పంచాయతీ ఇఓ సుబ్బారెడ్డి

**వేంపల్లె మేజర్న్యూస్:** గోవులు రోడ్లపై తిరగకుండా యజమానులు తగిన చర్యలు తీసుకోవాలని వేంపల్లె పంచాయతీ ఇఓ సుబ్బారెడ్డి సూచించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ స్థానిక కడప-పులివెందుల, గండిరోడ్లలో, మార్కెట్ యార్డులో ఆవులు విచ్చలవిడిగా తిరుగుతున్నాయని..దీంతో ప్రజలు, వాహనదారులకు ఇబ్బందులు కలిగి తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నట్లు చెప్పారు. తక్షణమే యజమానులు ఆవులను రోడ్ల మీద తిరగకుండా చూడాలని లేనిపక్షంలో ఆవులను దూరపు ప్రాంతాలకు తరలిస్తామన్నారు.

## దార్శనీకుడు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

– రామారావు కాలనీలో ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ – బహుజన భీమ్ సేన ఆధ్వర్యంలో అన్నదానం

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** బహుజన భీమ్ సేన ఆధ్వర్యంలో బుధవారం స్థానిక రామారావు కాలనీ పార్క్ ఎదుట సమతామూర్తి,భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నూతన విగ్రహా విష్కరణ కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది.బహుజన భీమ్ సేన ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్.అంబెడ్కర్ విగ్రహనికి గజమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ నుండి ర్యాలీగా వెళ్లి రామారావు కాలనీలో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా బహుజన భీమ్ సేన వ్యవస్థాపకులు పుంగునూరు శేషాద్రి అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది.ఈ సభకు ముఖ్య అతిథులుగా మాలమహానాడు జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ యమల సుదర్శనం,సిపిఐ జిల్లా నాయకులు తోపు కృష్ణప్ప,విసికె పార్టీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ముత్యాల మోహన్ లు మాట్లాడుతూ అంబేద్కర్ చిన్నతనం నుండి ఎన్నో అవమానాలు అవహేళనలు చవిచూసిన దేశంలో మానవ హక్కులు,అస్పృశ్యుల,విముక్తి కోసం జీవితాంతం పోరాడిన యోధుడని కొనియాడారు.ఉన్నతమైన గుణములు కలిగిన ఇలాంటి వ్యక్తి భారతదేశంలోనే కాదు ప్రపంచంలో కూడా కానరాడని, కడుపునిండా తిండి లేక పస్తులు ఉండి కూడా ప్రపంచంలో అత్యంత గొప్ప విశ్వవిద్యాలయం నుండి పట్టాలు పొందిన గొప్ప విద్యావేత్తగా,ఆర్థిక వేత్తగా, నాయ కుడిగా, రచయితగా, ప్రొఫెసరుగా జర్నలిస్టుగా,రాజ్యాం గాన్ని అందించిన రూప శిల్పిగా ప్రతి ఒక్కరు అంబేద్కర్ రచనలు చదవాలి, అయన ఆలోచనల్లో నడవాలని పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీ నాయకులు అమరనాథ్ మాట్లాడుతూ యువత ముందు కొస్తే వాడవాడల, కాలనీల్లో,గ్రామాల్లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలు ఏర్పాట్లు చేయడానికి విగ్రహాలు అందిస్తానని ప్రకటించారు. ఎస్సిలను నమ్మిన వారు ఎవరు మోసపోలేదన్నారు. మదనపల్లె లో 30 అడుగుల అంబేద్కర్ విగ్రహన్ని ఏర్పాటు చేయ డానికి ఎవరు ముందుకు వచ్చిన సొంత నిధులను సమకుర్చుతానన్నారు.మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు,వడ్డెర సంఘం నాయకులు రేపన మనోహర్ మాట్లాడుతూ అసంఖ్యాకమైన దేవాలయాలు ఉన్న భారతదేశంలో నిత్యం వెలు గుతూ ఉండే ఆరని దీపం అంబేద్కర్ అని,దేశంలో ఏమూల నుండి చూసినా ఆ దీపం నిత్యం వెలు గుతూనే ఉంటుందని కొనియాడారు. అనంతరం స్థానిక ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పురం సహదేవ గుండా మనోహర్, ముబారక్,రాజ బాబు,బహుజన భీమ్ సేన నాయకులు నాగ రాజు,నాగార్జున, సుధీర్,జగదీష్, వేదాంత్, అల్తాఫ్, చెన్నకేశవరెడ్డి రాము స్థానిక రామారావు కాలనీ గంగులప్ప,రాజు బాబు, రామ్మూర్తి,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



## వైకాపా నుండి తెదేపాలోకి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో చేరిక

**మైదుకూరు మేజర్న్యూస్ :** చాపాడు మండలం వెదురూరు గ్రామం సానాపల్లే సదా శివారెడ్డి,వారి అనుచరులు వైకాపా నుండి తెదేపా లో పుట్టా సుధాకర్ యాదవ్ గారి సమక్షంలో చేరిక చాపాడు మండలం వెదురూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సానేపల్లి సదాశివరెడ్డి, పాలగిరి ఓబుల్ రెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి సుబ్బరాయుడు శెట్టి తదితర వారి అనుచర వర్గం మైదుకూరు టిడిపి ఇన్చార్జి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో భారీగా చేరడం జరిగినది. ఈ సందర్భంగా పుట్టా సుధాకర్ యాదవ్ మాట్లాడుతూ నన్ను నమ్మిన కార్యకర్తలకు అన్ని విధాల ఆదుకుంటానని వారికి ఏ కష్టం వచ్చినా నేను చూసుకుంటానని అందరు కలిసి వచ్చే ఎన్నికల్లో నా గెలుపు కోసం కృషి చేయాలని నేను రెండుసార్లు ఓడిపోయినఈసారినాకుఒకవిషయంఅండిఅభివృద్ధిచేసిచూపిస్తా నియోజవర్గాన్నిఅని తెలియచేశారు. టిడిపి మండల అధ్యక్షులు అన్నవరం సుధాకర్ రెడ్డి, జనసేన ఇన్చార్జి పందిటి మల్హోత్రా, సుదర్శన్ రెడ్డి,మేకల బాబు తదితర తెదేపా నేతలు,కార్యకర్తలు, నాయకులు భారీగా పాల్గొన్నారు.



# జీవి కుటుంబానికి వంద సంవత్సరాల రాజకీయ చరిత్ర ఉంది...

## వారి పాలనలోనే పీలేరు అభివృద్ధి చెందింది



**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు మాజీ శాసన సభ్యుడు జివి శ్రీనాథ్ రెడ్డి కుటుంబానికి వంద సంవత్సరాల రాజకీయ చరిత్ర ఉంది. వీరి తండ్రి స్వర్గీయ జీవి చంద్రశేఖర్ రెడ్డి పీలేరు పంచాయతీ సమితి అధ్యక్షులు గాను శాసనసభ్యుడిగాను ఉన్నారు. అప్పట్లో చంద్రశేఖర్ రెడ్డి పీలేరు ప్రభుత్వ ఆసుపత్రి మంజూరు చేయించి 30 పడకలను మంజూరు చేయించారు. ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న గిడ్డంగుల నిర్మాణానికి వ్యవసాయ మార్కెట్ కమిటీ నిర్మాణాలకుకడప రోడ్డులో చేప పిల్లల ఉత్పత్తి కేంద్రానికి స్థల సేకరణ చేశారు. తిరుపతి రోడ్డులో రహదారి శాఖ భవన నిర్మాణాలు చేయించారు. జీవి చంద్రశేఖర్ రెడ్డి శాసన సభ్యుడిగా ఉన్నప్పుడు రాష్ట్ర సెంట్రల్ బ్యాంక్ చైర్మన్గా ఉంటూ వేలాదిమంది నిరుపేదలకు ఉద్యోగాలు ఇప్పించారు . పీలేరు నడిబొడ్డులో ఉన్న పంచాయతీ కార్యాలయం నిర్మాణ నిమిత్తం స్థల సేకరణ చేయించారు. పీలేరు, చిన్నగొట్టిగల్లు, యర్రా వారి పాలెం, కె.వి పల్లి చిన్న గొట్టిగల్లు, రొంపిచర్ల ప్రాంతాలలో సబ్స్టేషన్లు మంజూరు చేయించారు. ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న జాగాలు ప్రస్తుత విలువ కోట్ల రూపాయలలో ఉన్నది. ఆయన తర్వాత తనయుడు జీవి శ్రీనాథ్ రెడ్డి 1984 చిత్తూరు జిల్లా పరిషత్ చైర్మన్గ ఓటర్ల చేత ఎన్నుకోబడ్డాడు ఆయన చైర్మన్ గా ఉన్నప్పుడు జిల్లా వ్యాప్తంగా వేలాదిమందికి ఉపాధ్యాయ ఉద్యోగాలు ఇప్పించారు.ఎవరి దగ్గర కూడా ఒక్క రూపాయి ఆశించకుండా నీతి నిజాయితీగా పరిపాలించారు. పీలేరులో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి సుమారు 30 ఎకరాల భూ సేకరణ చేశారు. ఇప్పుడా ఆ బస్టాండు పట్టణ నడిబొడ్డున ఉన్నది. ఇది కూడా కోట్ల రూపాయలు విలువ చేస్తున్నది అగ్నిమాపక కేంద్రాన్ని మంజూరు చేయించారు. తిరుపతి రోడ్ లో టీటీడీ కళ్యాణ మండపాన్ని ,వందల సంఖ్యలో ప్రభుత్వ పాఠశాల భవనాలను మంజూరు చేయించారు. సీనియర్ సివిల్ కోర్టును మంజూరు చేయించారు. ఎర్ర వారి పాలెం మండలంలో నల్ల సముద్రం చెరువును నిర్మించారు . శ్రీనాథ్ రెడ్డి రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షునిగాను, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి



సభ్యుడిగాను ఉన్నారు ఇంతేగాక పీలేరులోని కోటపల్లిలో 8 సంవత్సరాల మునుపు తన సొంత నిధులతో సుమారు నాలుగు కోట్ల రూపాయలతో సతీసమేతఆండాళ్ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని నిర్మించారు దీని తోడు కళ్యాణ మండపం భోజనశాలను కూడా నిర్మించారు. ఈ ఆలయానికి ప్రతిదినంవందలసంఖ్యలోభక్తులు తాకిడి ఉంటుంది. శ్రీనాథ్ రెడ్డి తనయుడు జీవి రాకేష్ రెడ్డి గత మూడు సంవత్సరాలుగా రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ తాత తండ్రి యొక్క వారసత్వాన్ని స్వీకరించారు. ఈ విధంగా జీవి చంద్రశేఖర్ రెడ్డి, జీవి శ్రీనాథ్ రెడ్డి చేసిన కృషితో అప్పటి పీలేరు నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందినది.

# ప్రజలంతా సురక్షంగా ఉండాలి

## అరుణాచలంలో ప్రత్యేక హెూమాలు-కాశిభట్ల సత్య సాయినాథ్ శర్మ



స్వామివారి సేవలో సాయినాథ్‌శర్మ

**కమలాపురం మేజర్ న్యూస్ :** ప్రజలు సుభిక్షంగా ఉండాలని తమిళనాడులోని తిరువన్నమలై (అరుణాచలం)లో పరమశివుడు అరుణ చలేశ్వరుడినికి ప్రత్యేక పూజలు నిర్వహించిన రాష్ట్ర టిడిపి మాజీ కార్యదర్శి పుణ్యభూమి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కాశిభట్ల సత్య సాయినాథ్ శర్మ, ఆయన కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు, ఆలయ ప్రధాన అర్చకులు వేద అశోక్ గురుకుల్ ఆధ్వర్యంలో గర్భాలయం ఎదుట ఉన్న హెూమ మండపంలో హెూమాలు నిర్వహించారు, పరమశివుడికి అమ్మవారికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించి కుటుంబ సభ్యులతో కలిసి తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు, స్వామి వారిఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు..



ప్రత్యేక పూజలో సాయినాథ్ శర్మ కుటుంబ సభ్యులు..

# ఉద్యోగులల పట్ల చిన్నచూపు తగదు



డిప్యూటీ..తాసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న జెఎసి నాయకులు-ఎస్టీయు రాష్ట్రకౌన్సిలర్ పి.రమణారెడ్డి

**కలసపాడు మేజర్ న్యూస్ :** ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో రాష్ట్రప్రభుత్వం అనుసరిస్తున్న నిరంకుశవైఖరి అన్యాయమని ఎస్టీయు రాష్ట్రకౌన్సిలర్ పి.రమణారెడ్డి పేర్కొన్నారు. ఎపి జెఎసి ఉద్యమ కార్యాచరణలో భాగంగా తాసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసీల్దార్ బి.నరేంద్ర కు వినతిపత్రం అందజేసిన తదనంతరం రమణారెడ్డి మాట్లాడుతూ,12వ పి.ఆర్.సి. 01-07- 2023 నుంచి అమలు కావలసి ఉందని,తక్షణం ప్రస్తుత నిత్యావసర ధరలకు అనుగుణంగా 40% మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పెండింగ్ ఉన్నటువంటి మూడు డిఏలు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేశారు.ఉపాధ్యాయులకు ఉద్యోగులకు చెల్లించవలసిన పిఎఫ్,ఎపిజిఎల్ఐ, సరెండర్ లీవ్ బిల్లులు, కరువుభత్యం బకాయిలు వెంటనే చెల్లాంచాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ ను రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాలని, కేంద్ర ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జీవో నెంబర్ 57 అమలు చేసి 2003 నోటిఫికేషన్ ద్వారా నియమింపబడిన వారికి అందరికీ పాత పెన్షన్ విధానం వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. 2024 డీఎస్సీలో ప్రవేశపెట్టిన అప్రెంటిస్ విధానం ను రద్దు చేయాలని,ప్రాథమిక విద్యావ్యవస్థకు ప్రమాదకారిగా పరిణమించిన జీవో నెంబర్ 117 రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ప్రతి నెల ఒకటో తేదీ జీతాలు పెన్షన్లు చెల్లించాలని డిమాండ్ చేశారు. కస్తూరిబా పాఠశాలలు తదితర సమగ్రశిక్ష కింద పనిచేయుచున్న పనిచేస్తున్న కాంట్రాక్టు ఉపాధ్యాయులను, ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు.70 సంవత్సరములు నిండిన పెన్షనర్లకు అదనపు పెన్షన్ 15 శాతానికి పెంచి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎం.శేఖర్ బాబు,జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎస్.వి.సత్యనారాయణ, మండలశాఖ అధ్యక్షుడు సి.వెంకటరెడ్డి,జిల్లా కమిటీ కన్వీనర్ కె.వి.సత్యనారాయణ,ఎన్.శివారెడ్డి, జిల్లాకౌన్సిలర్లు శ్రీనివాసులు, విజయభాస్కర్ రెడ్డి,బాలరాజు నాయక్, శ్రీనివాసులు, రామక్రిష్ణారెడ్డి, కమాల్,రాజగోపాల్ రెడ్డి,తిరుపతిరెడ్డిఎఎస్ఓపి.అశోక్ కుమార్, పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## రోడ్ల పైన ద్విచక్ర వాహనాలు తోపుడు బండ్లు పెడితే చర్యలు తప్పవు - అర్బన్ సిఐ యుగంధర్, ఎస్ఐ సత్యనారాయణ



**బద్వేల్ మేజర్‌న్యూస్ :** బద్వేల్ అర్బన్ సీఐ యుగంధర్ ఎస్సై సత్యనారా యణ పట్టణం లోని ప్రధాన రహదారులలో ట్రాఫిక్ పై పలువురు వాహన దారులకు సలహాలు సూచనలు ఇచ్చారు, వాహనదారులు ప్రతి ఒక్కరూ సిగ్నల్స్ వద్ద రూల్స్ పాటించాలని, రోడ్లపై ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలిపి ట్రాఫిక్ అంతరాయం కలిగించకూడదన్నారు, రోడ్లపై ఆటోలు, తోపుడు బండ్లు, ద్విచక్ర వాహనాలు ఎక్కడపడితే అక్కడ నిలిపితే వారికి జరిమానా తప్పనిసరిగా విధిస్తామన్నారు, వాహనాలకు సంబంధించిన రికార్డులు ఎప్పటికప్పుడు సరిచేసుకుంటూ ఉండాలన్నారు, వాహనాలు తోలేటప్పుడు హెల్మెంట్ సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని మొబైల్ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వాహనదారులకుహెచ్చరించారు,ద్విచక్రవాహనదారులుయువకులు అతివేగం తగ్గించాలని నెమ్మదిగా వాహనాలను నడపాలన్నారు, అనంతరం పలు ప్రధాన రహదారులలో ఫుట్ పెట్రోలింగ్ ద్వారా పలువురికి ట్రాఫిక్ మీద అవగాహన కల్పించారు, వీరి వెంట పలువురు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# బడుగు, బలహీనవర్గాలకు ద్రోహం చేసిన జగన్ రెడ్డి



**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని 139 వెనుకబడిన కులాల వారిని 56 కార్పోరేషన్లుగా విభజించి వాటికి ఛైర్మన్లు గా పవర్ లేని పదవులు కట్టబెట్టి సామాజికన్యాయం చేసామని గొప్పలు చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి గడచిన ఐదేళ్ళ కాలంలో ఏ ఒక్క బి.సి. కులానికి సంబంధించిన కార్పోరేషన్ కు ఎన్ని నిధులు మంజూరు చేసాడో, బి.సి.లంతా గమనించాలని,వెనుకబడిన తరగతులకు సమున్నత స్థానం కల్పిస్తామని గత ఎన్నికల ముందు బి.సి. డిక్లరేషన్లో పదవులు, కాంట్రాక్టులు యాభైశాతం వరకు బి.సి.లకు కేటాయిస్తున్నామని గొప్పలు చెప్పి తీరా అధికారంలోకి వచ్చాకఎక్కడైనా పనులు యిచ్చారా? కనీసం ఆ జీ.వో. అమలుచేసారా? మాటకు ముందు నా ఎస్సీ, నా ఎస్టీ, నా బి.సి., నా మైనారిటీ అంటూ మాయ మాటలు చెప్పి బడుగు, బలహీనవర్గాలకు నామినేటెడ్ పదవులు గానీ, కార్పోరేషన్ పదవులు గానీ, విశ్వవిద్యాలయల్లో గానీ, తిరుమల తిరుపతి దేవస్థానంలో గానీ ఎంతమందికి కీలక పదవులు కట్టబెట్టారో చెప్పాలని డిమాండ్ చేస్తూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో లోకసభ స్పీకర్, రాష్ట్ర శాసనసభ స్పీకర్, విశ్వవిద్యాలయాలకు ఉపకులపతులుగా, ఆర్టీసి, ఏపిఐఐసి, తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్లుగా ప్రతిచోటా బడుగు, బలహీనవర్గాలకు అత్యధిక ప్రాధాన్యమిచ్చి బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలను నియమించి రాజకీయంగా చైతన్యవంతుల్ని చేసి సామాజిక సాధికారితనుఅక్షరాల అమలు పరిస్తే, యీఐదేళ్ళపాలనలో 1082నామినేటెడ్ పదవుల్లో 80% పైగాఒకే సామాజికవర్గానికి కట్టబెట్టి,మిగిలిన పదవుల్లో అరకొరగా వున్నబడుగు, బలహీనవర్గాలకు కనీసంప్రోటోకాల్ కూడా పాటించకుండామనపైన పెత్త నం సాగించడమేకాకుండా తన అసమర్ధతను కప్పిపుచ్చుకునేందుకు రాబోయేఎన్నికల్లో గెలుపు అవకాశాలు లేవంటూ కేవలం బలహీనవర్గాలనేటార్గెట్ చేస్తూ సిట్టింగ్ ఎమ్మేల్యేలైనమనకు ఈసారి టికెట్ లేదంటూఘోరంగా అవమానిస్తున్న యీ ముఖ్యమంత్రిని, యీ వైసిపిప్రభు త్వాన్ని గద్దె దింపేందుకుమనమంతా నడుంబిగించాలని పిలుపునిచ్చిన యీ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీబిసి సెల్ రాష్ట్రకార్యదర్శి సుంకర వేణుగోపాల్, కడపకార్య నిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, కడప పార్లమెంటరీ తెలుగు వాణిజ్య విభాగపు ఉపాధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, తెలుగుయువత నాయకులు సిజె.రమణ (సమర) లు,తదితరులు పాల్గొన్నారు. పార్లమెంటరీ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు, కడపపార్లమెంటరీతెలుగు వాణిజ్య విభాగపు ఉపాధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్, తెలుగు యువత నాయకులు సిజె.రమణ(సమర) లు,తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే.. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం



## ఉప ముఖ్యమంత్రి అంజాద్ బాషా..



**కడప మేజర్‌న్యూస్ :** ప్రజా సంక్షేమం, ప్రజారోగ్యమే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా అన్నారు. బుధవారం కడప నగరంలోని 2వ డివిజన్ పరిధిలోని వైఎస్ఆర్ నగర్ లో రూ.4.95 లక్షల ఎంపీ ల్యాడ్స్ నిధులతో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ వైఎస్ఆర్ ప్యూరిఫైడ్ మినరల్ వాటర్ ప్లాంటును కడప నగర మేయర్ కె.సురేష్ బాబు, ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్ రెడ్డిలతో కలిసి రాష్ట్ర ఉపముఖ్య మంత్రి ఎస్.బి.అంజాద్ బాషా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా మాట్లాడుతూ.. "ఆరోగ్య ఆంధ్రప్రదేశ్" లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శ్రమిస్తున్నారన్నారని, అందుకోసం అన్ని పట్టణాలు నగరాల్లో తాగునీరు, పరిశుద్యంపై ప్రత్యేక దృష్టి సరిస్తున్నారన్నారు. నగరాలలో మంచినీటి సరఫరా, మురుగునీరు, వరద నీరు పారుదల, పారిశుద్ధ్య కార్యక్రమాలు సమర్థవంతంగా నిర్వహించడం జరుగుతోందన్నారు. సంక్షేమ పథకాల అమలు నిర్వహణలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చక్కటి ప్రణాళిక, కార్య సాధన దిశగా అడుగులేస్తున్నారన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా.. జిల్లా నగర అభివృద్ధిలో తనవంతు సహకారాన్ని అందిస్తున్న కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి అభినదనలు తెలిపారు. రూ.4.95 లక్షల.ఎంపీ. ల్యాడ్స్ నిధులతో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ మినరల్ ప్లాంటు ద్వారా.. 2వ డివిజన్ పరిధిలోని ప్రజలకు స్వచ్ఛమైన మినరల్ వాటర్ అందనుందన్నారు. ఎలాంటి తాగునీటి సమస్య తలెత్తదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఏ రాష్ట్రం అమలు చేయలేని పథకాలను ప్రవేశ పెట్టిందన్నారు. గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది ద్వారా పథకాలన్నింటినీ పటిష్టంగా అమలయ్యేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ ఫలాలను అర్హులయిన ప్రతి ఒక్కరూ అందుకొని సంతృప్తి స్థాయిలో లబ్ది పొందాలని, భవిష్యత్తులో కూడా వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మరిన్ని వినూత్న సంకేమ పథకాలను ప్రజల మునీళ్లకు తీసుకువస్తుందని ఉపముఖ్యమంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కడప నగర డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, స్థానిక కార్పొరేటర్ ముక్కరపు సుబ్బారెడ్డి, వైసీపీ నేత అఫ్జల్ ఖాన్ డివిజన్ ఇంచార్జి రాజగోపాల్ రెడ్డి, వైసీపీ నాయకులు ఉమైర్, స్థానిక నేతలు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# అక్రమ మద్యంపై ప్రత్యేక దృష్టి

## మద్యం బాటిల్‌ను పట్టివేత

## వల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ కత్తి వెంకట రమణ..



**వల్లూరు మేజర్ న్యూస్:** అక్రమంగా అమ్ముతున్న మద్యం బాటలను పట్టుకొని ఒకవ్యక్తినిఅరెస్టుచేసినవల్లూరు సబ్ ఇన్స్పెక్టర్ కత్తి వెంకట రమణ, పోలీసులు తెలిపిన వివరాల మేరకు మండల పరిధిలోని వల్లూరు మెయిన్ బజార్లో బుధవారంఅక్రమంగామద్యంఅమ్ముతున్నట్లు తెలుసుకొని పోలీస్ సిబ్బందుతో కలిసి ఒక వ్యక్తిని పట్టుకొని అతని వద్ద నుంచి 30 అక్రమ మద్యం బాటిల్స్ ను స్వాధీనపరుచుకున్నా ఎస్సై, ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ఎవరైనా అసాంఘిక పాలనకు పాల్పడితే కఠిన చర్యలు చట్టపరంగా తీసుకుంటామని అన్నారు..

# ఉపాధి హామీ పథకంలో ప్రతి కూలీకి పని కల్పించాలి

– ఎంపీడీవో ఎస్. సుగుణ శ్రీ

**దువ్వూరు,మేజర్ న్యూస్:** మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకమునకు వెళుతున్న కూలీలకు ప్రతి ఒక్కరికి పని కల్పించాలని మండల అభివృద్ధి అధికారి ఎస్. సుగుణ శ్రీ, మండల ఉపాధి హామీ ఏపీవో డాక్టర్ వసంత కుమార్ లు పేర్కొన్నారు. బుధవార ము స్థానిక ఎంపిడిఓ సభాభవనంలో మండలంలోని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ తో సమావేశం నిర్వహిం చారు .ఈ సందర్భంగా ఎంపీడీవో సుగుణ శ్రీ ,ఏపీవో డాక్టర్ వసంత్ కుమార్ లు మాట్లాడుతూ మండలంలోని 23 గ్రామ పంచాయతీలలో పనికి వెళ్తున్న ఉపాధి హామీ కూలీలకు పని కల్పించాలన్నారు. ప్రతి ఒక్క కూలీకి 272 రూపాయలు పడేటట్లు పని కల్పించాలన్నారు. ఇంకా ఉపాధి హామీ పనులపై చర్చించడం జరిగిందన్నారు .ఈ కార్యక్రమంలో ఈసీ ఇందిరా ప్రియాంక, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.



# పలు కుటుంబాలు టిడిపిలో చేరిక



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దన్న పాడు గ్రామంలో బుధవారం ఊపే సుఖిరామిరెడ్డి సమక్షంలో మాజీ సర్పంచ్ పార్వతమ్మ మాజీ సర్పంచ్ శివారెడ్డి పలు కుటుంబాలు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. భూపేష్ సుబ్బి రామిరెడ్డి మాట్లాడుతూ పార్టీలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తామని పాత కొత్త కలయికలను కలుపుకొని నియోజక వర్గంఅభివృద్ధిపథంలోనడిపిస్తాననిప్రతిఒక్కరూ కష్టపడి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా తనని ఎమ్మెల్యే గెలిపించాలని పార్టీలో చేరిన వారిని కోరారు. రాష్ట్ర కార్యదర్శి రమణారెడ్డి,మండల తెలుగుదేశం పార్టీ బాధ్యతలు మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి రామకృష్ణారెడ్డి బాలగరికి రెడ్డి మధుసూదన్ రెడ్డి నిత్య వర్ధన్ రెడ్డి మహేందర్ రెడ్డి వెంకట మోహన్ రెడ్డి, రామిరెడ్డి శంకర్రావు రెడ్డి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సాయి కిషోర్ రెడ్డికి, రూపేష్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కొరముట్ల,



**రైల్వే కోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు పట్టణంలో వైఎస్ఆర్సీపీ కార్యాలయం లో ఏపీ టూరిజం డైరెక్టర్, వత్తలూరు సాయి కిషోర్ రెడ్డి, వైసీపీ యువ నాయకులు రూపేష్ రెడ్డిల వైసీపీ నాయకులు సమక్షంలో కేక్ ను కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు ప్రభుత్వ విప్, శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు ఇరువురికి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప మండల అధ్యక్షుడు రామిరెడ్డి ధ్వజ రెడ్డి, ఏపీ టూరిజం డైరెక్టర్ నాగేంద్ర, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్ రాజు,ఉప సర్పంచ్ తోట శివ సాయి, పట్టణ కన్వీనర్ రమేష్, మాజీ జెడ్పీటీసీ రాజేశ్వరమ్మ,రవుఫ్, రమణారెడ్డి, దొంతిరెడ్డి రాజారెడ్డి,బత్తల సుబ్రహ్మణ్యం, నాగరాజు,ఇర్ఫాన్,ఫరూక్ , వైసీపీ నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# విదేశీ యూనివర్సిటీల వల్ల సామాజిక అసమానతలు పెరుగుతాయి: జెవివి

**ప్రొద్దుటూరు అర్బన్ మేజర్‌న్యూస్ :** విదేశీ యూనివర్సిటీల వల్ల సామాజిక అసమానతలు పెరుగుతాయని జనవిజ్ఞాన వేదిక జిల్లా కార్యదర్శి హేమంత్ కుమార్ అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో స్థానిక వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల నందు విదేశీ యూనివర్సిటీలకు అనుమతులు – ఉన్నత విద్యకు దూరమవుతున్న అట్టడుగు వర్గ విద్యార్థులు పుస్తక పరిచయ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ సిద్ధేశ్వర రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో హేమంత్ మాట్లాడుతూ రజనీ కొఠారి కమీషన్ విద్య వ్యవసాయానికి, పారిశ్రామిక రంగానికి, సేవా రంగానికి అనుబంధంగా ఉండాలని తెలిపింది. కానీ ఈరోజు విదేశీ యూనివర్సిటీల పేరుతో సామాజిక అసమానతలు పెంచుతూ, ఆర్థిక దోపిడీకి చేయడానికి ప్రభుత్వ అనుమతులివ్వడాన్ని ప్రజలు వ్యతిరేకించాలని అన్నారు. "అందరికీ విద్య" లేకుండా కేవలం కొనుక్కునే ఒక వాణిజ్య వస్తువుగా విద్య మారిందని అన్నారు. జనవిజ్ఞాన వేదిక ఉపాధ్యక్షుడు వేంపల్లి రాజశేఖర్ మాట్లా డుతూ విద్యా ప్రమాణాలు పెంచాలని చెబుతూ విదేశీ యూనివర్సిటీలకు అనుమతులిచ్చారు కానీ మనం గమనిస్తే ప్రభుత్వ యూనివర్సిటీలలోనే చదివినవారే ప్రపంచంలో ఉన్నత స్థాయిలో ఉన్నారనేది వాస్తవం అని అన్నారు. ఈ క్రమంలో అధిక ఫీజులు రాబట్టడం, రిజర్వేషన్లు అమలు కాకపోవడంతో విద్య అందరికీ దూరం అవుతుందని అన్నారు. 5,6 శతాబ్దాలలో ఆర్యభట్ట, భాస్కర చాలా గొప్ప జ్ఞానాన్ని అందించారు. ఆ జ్ఞానం ను ఒకదశలో నాశనం చేశారని అన్నారు.



రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్ మాట్లాడుతూ ప్రస్తుతం కావాల్సినది మనల్ని దోచుకునే విదేశీ యూనివర్సిటీలు కాదు మనల్ని నిలబెట్టే ప్రత్యామ్నాయ విద్యా విధానం కావాలని అన్నారు. సామాజిక చైతన్యం పెంచే చదువులు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జెవివి నాయకులు కార్తిక, అధ్యాపకులు భువన్, ప్రసాద్, రాము, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# నేడు కలసపాడు మండలంలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరిక



**కలసపాడు మేజర్‌న్యూస్ :** కలసపాడు మండలం లో నేడు మండలంలోని మామిళ్ళ పల్లెలో ముదిరెడ్డిపల్లి లింగారెడ్డి పల్లె మామిళ్ళ పల్లె గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు ఉదయం 10 గంటలకు టిడిపి పార్టీలోకి చేరుతున్నట్లు కలసపాడు తెదేపా మండల ఇన్చార్జి గోపవరంవెంకట్రామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమానికి బద్వేల్ యువ నాయకుడు తెలుగుదేశం పార్టీ రథసారథి రితీష్ కుమార్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే విజయమ్మ హాజరవుతున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమానికి మండలంలోని పార్టీ కార్యకర్తలు హాజరుకావాలని వారు తెలిపారు

సూర్య
www.suryaa.com
గురువారం
15 ఫిబ్రవరి 2024

# పీలేరు నియోజక వర్గంలో వైసిపి నుండి టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

## సాదరంగా ఆహ్వానించిన టీడీపీ జాతీయనేత నల్లారి



**పీలేరు మేజర్ న్యూస్ :** అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గంలో వైసీపీ నుండి టీడీపీలోకి భారీగా వలసలు కొనసాగు తున్నాయి.కలికిరి మండలంలోని చీకటి పల్లి పంచాయతీ రంగనాథపురంలో బాబు షూరిటీ– భవిషత్తు గ్యారెంటీ కార్యక్రమంలో,తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి,పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.కిషోర్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలోవైసిపి నుండి టీడీపీలోకి వచ్చిన నాయకులు, కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పిపార్టీలోకి ఆహ్వానించారు.ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి ఒక్క చాన్స్ అంటూ,అన్ని రంగాల ప్రజలకు మోసం చేయడమే పనిపెట్టుకు న్నారని అన్నారు.పాదయాత్రలో ఇచ్చిన వాగ్దానాలు తుంగలో తొక్కి, వ్యవస్థలను అధోగతిపాలు పట్టించి, అధికారులకు పావులుగా వాడుకొని వాళ్ళ జీవితాలు సర్వనాశనం చేశారని మండిపడ్డారు.పార్టీని నమ్ముకొని వచ్చిన వారందరికి సమస్యలు పరిష్కరించడంతోపాటు,సముచిత స్థానంకల్పిస్తానని భరోసాఇచ్చారు.రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ వచ్చే ఎన్నికల్లో ప్రభంజనం సృష్టించి నవశకానికి నాంది పలక నుందనిఅన్నారు.ఈ కార్యక్రమం స్వరూప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. రామ్మోహన్ రెడ్డి, తేజేశ్వర రెడ్డి, ద్వారక నాద రెడ్డి, వెంకటరమణారెడ్డి, నాగేంద్ర, రమేష్, మనోహర్, నాగయ్య, వేణుగోపాల్, పవన్, నాగార్జున, రెడ్డెప్ప,కృష్ణా రెడ్డి, సహదేవ రెడ్డి, ఓబుల్ రెడ్డి, %వీ% వెంకట రమణా రెడ్డి,వినోద్, వెంకటేష్, నరసింహులు,సతీష్, వెంకటేష్, బాబులు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

# బద్వేల్‌లో ఆయన ఒక్కడే 6సార్లు ఎమ్మెల్యే



**కలసపాడు మేజర్ న్యూస్:** బద్వేల్ నియోజకవర్గం 1952లో ఏర్పాటు కాగా ఇప్పటివరకు 16 సార్లు ఎన్నికలు జరిగాయి. ఈ స్థానం నుంచి ఎనిమిది మంది ఒక్కసారి మాత్రమే ఎమ్మెల్యేగా గెలిచారు. బిజీవేముల వీరారెడ్డి ఆరుసార్లు (1967, 1972, 1983, 1985,1994,1999) గెలిచారు. అలాగే శివరామకృష్ణ 1978, 1989లో ఎమ్మెల్యే అయ్యారు. మిగిలిన వాళ్లు రెండోసారి గెలవలేదు. ప్రస్తుత ఎమ్మెల్యే సుధా వైసీపీ తరఫున మరోసారి పోటీ చేస్తే గెలుస్తారో లేదో చూడాలి. టిడిపి అభ్యర్థిగా కొత్త వ్యక్తి ఎంట్రీ ఇస్తానని టాక్ నడుస్తుంది.

# బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకి గ్యారెంటీ

ప్రొద్దుటూరు అర్బన్ మేజర్ న్యూస్ : స్థానిక పట్టణంలోని 3 వ వార్డ్ లోని రాంనగర్ టిడిపి ఇంచార్జి జి.వి.ప్రవీణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకి గ్యారెంటీ సతీమణి మౌనిక , అక్క హరిత బుధ వారం సాయంత్రం ఇంటింటికి వెళ్లి కరపత్రాలతో ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం, రాజ, దంతి కిరణ్ కుమార్,గండ్లురు వీర శేఖర్, నాగ సుబ్బారెడ్డి , జిల్లెల్ల వెంకటేశ్వర్లు, మాజీ కౌన్సిలర్ భాగ్యమ్మ, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి తాటి శ్రీనివాస్ యాదవ్, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆవుల దస్తగిరయ్య ,భగసింగ్ కాలనీ పట్నం మాబాష, గోపవర%శీ% గగ్గుటూరి గౌస్ మొహిద్దీన్, హెూటల్ మధు,టిడిపి నాయకులు కార్యకర్తలు నందమూరి అభిమానులు పాల్గొన్నారు.

